
ఈనాడు ఖమ్మం

ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

విఘ్నరాజ.. అందుకో మా పూజ



ఖమ్మం: ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన గణనాథుడు

చిత్రమాలిక మధ్య పేజీల్లో

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో మంచి వక్తగా మారండి!.. ప్రత్యేక శిక్షణ

వివరాలు 16లో

గ్రానైట్ రంగాన్ని దెబ్బతీసేందుకే జీఎస్టీ విధింపు

గ్రానైట్ యజమానుల నిరవధిక నిరాహార దీక్షలో తమ్మినేని

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

చిన్నతరహాకు చెందిన గ్రానైట్ పరిశ్రమపై 28 శాతం జీఎస్టీ విధించటం అనేది ఆ రంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయటమే అవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. గ్రానైట్ పరిశ్రమపై జీఎస్టీ 28 శాతం నుంచి 5 శాతంకు తగ్గించాలని శనివారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్‌లో యజమానులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి పూర్తి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక విధానాలు అమలులో భాగంగా నోట్లు రద్దు, జీఎస్టీ విధానం, డిజిటలైజేషన్ వంటి విధానాలు కేంద్రం అమలులోకి తెచ్చిందన్నారు. ఒకే దేశం.. ఒకే మార్కెట్.. ఒకే పన్ను.. అనే పద్ధతి భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భిన్న భాషలున్న దేశంలో సాధ్యం కాదన్నారు. ఆచరణ సాధ్యం కాని జీఎస్టీ విధానం వల్ల గ్రానైట్, టెక్స్‌టైల్స్ సహా పలు రంగాలు కుదేలవుతున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత

మిగతా 2వ పేజీలో



దీక్ష శిబిరంలో ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ఇక్కడే డేగకన్ను



సాంకేతిక నేరాలు పసిగట్టే వ్యవస్థ

ఖమ్మంలో సైబర్‌ల్యాబ్ ఏర్పాటు



ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే

సైబర్ నేరగాళ్ల ఆట కట్టించే అత్యాధునిక నిఘా వ్యవస్థ ఖమ్మం నగరంలో ఏర్పాటైంది. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే నెలకొల్పారు. సైబర్ నేరాల బాధితులకు జిల్లాలోనే సత్వర పరిష్కారం లభించనుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే ఒక సైబర్ నేరాన్ని పసిగట్టింది. సత్తుపల్లికి చెందిన ఒక బ్యాంకు వినియోగదారుడు తన ఖాతా నుంచి రూ.25వేలు గల్లంతైన విషయం తెలుసుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే రంగంలోకి దిగిన సైబర్‌పోలీస్ వ్యవస్థ కొన్ని గంటల్లోనే కేసును ఛేదించింది. నేరగాళ్ల ఆచూకీ, బ్యాంకు ఖాతా నుంచి నగదును తస్కరించిన విధానం, నిందితుడి ఆచూకీ కనుగొంది. ఈ సంఘటనతో జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న సైబర్ నేర బాధితుల్లో భరోసా ఏర్పడింది.

ఏంటీ వ్యవస్థ..

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అత్యాధునిక పరికరాలు, సాంకేతి పరిజ్ఞానంతో కూడిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశారు. నిన్నమొన్నటి వరకు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై బాధితులు ఎలాంటి ఫిర్యాదు చేయాల్సి వచ్చినా హైదరాబాదువైపు చూడాల్సి వచ్చింది. కొందరు బాధితులు అక్కడికి వెళ్లినా న్యాయం జరుగుతుందా అనే అనుమానంతో ఫిర్యాదు చేసేందుకే వెనకాడారు. సైబర్ నేరాల బాధితులు, సామాజిక మాధ్యమాల ద్వారా

మిగతా 2వ పేజీలో

ఇక్కడే డేగకన్ను

(మొదటిపేజీ తరువాయి) ఇబ్బందులు ఎదుర్కొన్నవారు స్థానిక పోలీస్‌స్టేషన్లకు వెళ్లినా ఫిర్యాదులు స్వీకరించని పరిస్థితి కొనసాగింది. సైబర్ ల్యాబ్ అందుబాటులోకి వచ్చాక ఉభయ జిల్లాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసుకునే అవకాశం దక్కింది.

మూడో నేత్రమే..

ఖమ్మం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతి పరిజ్ఞానం పొందుపర్చారు. ఇందుకు తగ్గట్టుగానే సాంకేతిక నిపుణులను ఈ విభాగంలో నియమించారు. ఒక సి.ఐ, ఒక ఎస్సై, అయిదుగురు సిబ్బంది ఈ విభాగంలో పనిచేస్తూ కేసులను శోధిస్తున్నారు. పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చిన సైబర్ నేరాల ఫిర్యాదులపై విశ్లేషణ చేస్తూ సంఘటనల నేపథ్యాన్ని, జరిగిన తీరును, నేరాలకు పాల్పడిన వ్యక్తులు, బృందాలను పసిగట్టే పనిలో ఉన్నారు. ఇటీవల జిల్లాలో జరిగిన పద కొండు నేరాలను శోధించిన నిఘా వ్యవస్థ క్లిష్టమైన కేసులకు పరిష్కరించే దిశలో ఉంది.

ఎలాంటి కేసులు శోధిస్తారంటే..

ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇతర సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమస్యలు, వేధింపులు, అశ్లీల చిత్రాలు, కించపర్చే సందేశాలు, అభ్యంతకరమైన దృశ్యాలు, వీడియోలు తదితర నేరాలన్నీ సైబర్ నేరాల జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు ఆన్‌లైన్ మోసాలైన బ్యాంకు ఖాతాల నుంచి సైబర్ పద్ధతిలో నగదు తస్కరించడం, బ్యాంకులను బురిడీ కొట్టించడం, వినియోగదారులను ఆన్‌లైన్ పేరుతో మోసం చేయడం వంటి అంశాలపై సైబర్‌ల్యాబ్ దృష్టి ఉంటుంది. ప్రత్యక్ష ప్రమేయం లేకుండా అంతర్జాలాన్ని ఉపయోగించుకుని స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌ల ద్వారా ఘరానా మోసాలు చేసేవారి వివరాలు ఇప్పుడు ఇక్కడే ఇట్టే పసిగడతారు.



సైబర్‌ల్యాబ్‌లో కోడింగ్ వివరాలు తెలుసుకుంటున్న సీపీ

జాగ్రత్తగా ఉండాలి

తఫ్సీర్ ఇక్బాల్, ఖమ్మం పోలీసు కమిషనర్

బ్యాంకు ప్రతినిధులమంటూ ఫిషింగ్‌కాల్స్, విషింగ్ కాల్స్ చేస్తూ నమ్మిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎదురైనపుడు స్థానిక పోలీసు స్టేషన్లో వెంటనే ఫిర్యాదు చేయవచ్చు. బ్యాంకు సిబ్బంది ఫోన్ చేసి సమాచారం సేకరించరనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. లాటరీ తగిలిందని, మీ ప్రైజ్‌మని ఖాతాకు పంపుతామని వివరాలు సేకరిస్తూ ఓటీపీ నెంబర్‌ను అడిగితే చెప్పవద్దు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఖమ్మం పోలీసు కమిషనరేట్ ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. ఖాతా నుంచి తస్కరణకు గురైన నగదు రావడం అంత సులువుకాదు. నేరగాళ్లు మాయం చేసిన డబ్బును ఈ-వ్యాలెట్‌లకు బదిలీ చేసుకుంటూ ఆన్‌లైన్ షాపింగ్‌లు చేస్తున్నట్లు తెలుస్తుంది.

మొదటి నేరం విజయవంతంగా ఛేదించారు

సత్తుపల్లికి చెందిన యూసఫ్‌కు ఈనెల 21న అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలను సేకరించాడు. తాను బ్యాంకు నుంచి మాట్లాడుతున్నట్లు నమ్మించి ఖాతా నెంబర్, ఇతర వివరాలు చెబుతూ బాధితుడి ఫోన్‌కు వచ్చిన ఓటీపీ నెంబర్‌ను తీసుకున్నాడు. ఆ వెంటనే రెండు విడతలుగా రూ.25వేల నగదు తస్కరించాడు. బాధితుడి ఖాతా నుంచి తస్కరించి నేరస్తుడు మరొక ఖాతాకు జమచేశాడు. నగదు మాయమైన విషయాన్ని గ్రహించిన బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. తొలుత పోలీసులు బ్యాంకు మేనేజర్‌కు ఫోన్ చేసి ఖాతా లావాదేవీలను నిలిపివేశారు. ఆ తర్వాత కేసు వివరాలను పోలీసు కమిషనరేట్ కార్యాలయంలోని సైబర్ ల్యాబ్‌కు తెలియజేశారు. సంఘటనపై సైబర్ క్రైం విభాగం సీఐ సారంగపాణి నేతృత్వంలో సిబ్బంది సాంకేతిక పరిజానాన్ని వినియోగించి నేరస్తుడు తస్కరించిన నగదుతో ఆన్‌లైన్ షాపింగ్ చేసినట్లు గుర్తించారు. నగదు బదిలీ అయిన బ్యాంకు వివరాలను కనుగొని జరిగిన సంఘటనను తెలిపారు. తిరిగి నగదును బాధితుడి ఖాతాలో జమచేసేలా చర్యలు చేపట్టారు. నిందితుడు జార్ఖండ్‌కు చెందిన వాడిగా నిర్ధారించారు. ఖమ్మం పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ సంఘటన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తం ఉండాలని సీపీ ఇక్బాల్ కోరారు.

తెరపై ఈనాడు

నర్తకి	అర్జున్‌రెడ్డి
వినోద	ఫిదా
శ్రీతిరుమల	జయ జానకీ నాయక
ఆదిత్య	వీఐపీ2
కిన్నెరసాని	వివేకం
శ్రీనివాస	నేనే రాజు నేనేమంత్రి
శ్రీసుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ

భద్రాద్రి రామాలయ వేళలు



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీ రోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామి వారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1,100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మ వారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయ స్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100

28న నాగార్జున సాగర్‌లో మహాధర్నా

ఖమ్మం మయూరిసెంటర్, న్యూస్‌టుడే: సాగర్ ఆయకట్టును పరిరక్షించాలని ఈనెల 28న ఖమ్మం, నల్గొండ జిల్లాల సీపీఎం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు తెలిపారు. శనివారం నగరంలోని సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో సాగర్ వ్యవసాయ రంగానికి కీలకమైనదన్నారు. జిల్లాలోని 21 మండలాల్లో 16 మండలాలు సాగర్ ఆయకట్టు కిందే సాగవుతున్నాయన్నారు. ప్రస్తుతం సాగర్ డెడ్‌స్టోరేజీకి చేరిందని, ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కర్ణాటక నుంచి నీటిని తీసుకురావడంలో తెలుగురాష్ట్రాల నీటి పారుదల శాఖామంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు ఖర్చుచేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెబుతుందని, ఈ ప్రాజెక్టులకు నీటిని ఎక్కడి నుంచి తీసుకొస్తారని ప్రశ్నించారు. మహాధర్నాలో జిల్లా నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

గ్రానైట్ రంగాన్ని దెబ్బతీసేందుకే జీఎస్టీ విధింపు: తమ్మినేని

(మొదటిపేజీ తరువాయి) పెరుగుతోందని అన్నారు. చట్టసభలు సమీక్షించాల్సిన జీఎస్టీ అమలు తీరును జీఎస్టీ మండలికి కట్టబెట్టారని ఆక్షేపించారు. దీంతో దేశ వ్యాప్తంగా అనేక వర్గాల నుంచి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందన్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఖమ్మంలో చేపట్టిన ఆందోళన మిగతా వర్గాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందన్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఈనెల 31 నుంచి తలపెట్టిన పాదయాత్రకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని, పాదయాత్రలో తానూ ఒకరోజు పాల్గొంటానని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడిదారులు, ఐటీ కంపెనీలకు అనుకూలమైన పారిశ్రామిక విధానం అమలు చేస్తోందని ఆరోపించారు. పారిశ్రామిక ప్రోత్సాహం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వర్లు, నున్నా నాగేశ్వరరావు, తెదేపా నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్లు, గ్రానైట్ పరిశ్రమల యజమానులు పారా నాగేశ్వరరావు, తాళ్లూరి మధుసూధన్‌రావు, వేముల రవికుమార్, పాటిబండ్ల యుగంధర్, తమ్మినేని వెంకట్రావు, జొన్నలగడ్డ రవికుమార్, నల్లమోతు వెంకట్‌బాబు, నజీర్, అశోక్ కొఠారీ, కనకమేడల సత్యనారాయణ, వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకాపై సమీక్ష

ఖమ్మం (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: మీజిల్స్, రూబెల్లా టీకాల పంపిణీపై వైద్యాధికారులతో శనివారం డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జరిగిన సమీక్షలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 1,74,812 మంది పిల్లలకు వ్యాక్సిన్ను అందిచామన్నారు. సెప్టెంబరు 4వ తేదీ వరకు మిగిలిన చిన్నారులకు టీకాలు వేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. టీకా పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులను సమీక్షించారు. అంగన్‌వాడీల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, డాక్టర్లు కళావతిబాయి, రాజేష్, రాంబాబు, ప్రమీల పాల్గొన్నారు.

ఎందుకీ హడావుడి?

జిల్లాకు నూతనంగా అయిదు కస్తూర్బా విద్యాలయాలు

భద్రాచలం, న్యూస్‌టుడే: భావి పౌరులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సి కొందరు ఉపాధ్యాయులు సృష్టించిన మాయాజాలమో? లేక ఏదైనా సరే చేసి చూపిస్తామన్న అతి విశ్వాసమోగానీ విద్యార్థినీలు చేరకుండానే కస్తూర్బా విద్యా విధానాన్ని ప్రారంభించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ. వాస్తవాలను తుంగలో తొక్కి తమ పని కానిచ్చేసేందుకు సిద్ధమయ్యారు. దీనికిగాను ఇప్పటికే విజయవంతంగా పనిచేస్తున్న భద్రాచలం బాలికోన్నత పాఠశాలలాంటి వాటిని వేదికగా చేసుకోవడం మన్యంలో సర్వత్రా ఆందోళన కలిగిస్తుంది. కొంతకాలంగా కొనసాగుతున్న కస్తూర్బా విద్యాలయాల నిర్వహణ గందరగోళంగా ఉండగా ఇప్పుడు మళ్లీ కొన్ని కేజీబీవీలు మంజూరు కావడంతో ఆ శాఖలో సందడి కనిపిస్తుంది. కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం ఈ గండం నుంచి ఎలా బయట పడాలో తెలియక తికమక పడుతున్నారు.

జిల్లాలో ఇప్పటికే తొమ్మిది చోట్ల తెలుగు మాధ్యమంలో కస్తూర్బా విద్యాలయాలు నిర్వహిస్తుండగా వాటిలో 6 నుంచి 10 వరకు బోధిస్తున్నారు. ప్రతీ తరగతిలో 40 సీట్లు ఉండడం వల్ల ఆ విద్యాలయాల్లో 200 మంది చొప్పున ఉండాలి. చాలాచోట్ల ఆ స్థాయిలో బాలికలు లేరు. దుమ్ముగూడెంలోని కేంద్రం 2006 నుంచి ఉన్నప్పటికీ దీని ఆలనా పాలన అధికారులకు పట్టడం లేదు. 170 మంది ఉన్న ఈ విద్యాలయంలో కనీస సదుపాయాలు లేవు. గదులు చాలక అవస్థలు పడుతున్నారు. మెనూ అమలులో గందరగోళం నెలకొంది. చర్లలోని కేజీబీవీ ప్రాంగణం ఇరుకుగా ఉంది. చంద్రుగొండ, పినపాక, పాల్వంచ, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, గుండాల మండలాల్లో తెలుగు మాధ్యమం కొనసాగుతుండగా ఇంకా కొన్ని చోట్ల సమస్యలు పరిష్కారం కాలేదు.

విద్యా సంవత్సరం ఎప్పుడు ప్రారంభమైంది?

వేసవి సెలవులకు ముందే 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమైందన్న సంగతిని జిల్లా విద్యాశాఖ విస్మరించినట్లుంది. ఈ లెక్కలను పరిగణలోకి తీసుకుంటే ఇప్పటికే త్రైమాసికం(3 నెలలు) పూర్తయింది. ఈ పరిస్థితుల్లో ఆంగ్ల మాధ్యమంలో ఈ జిల్లాకు అయిదు కస్తూర్బా విద్యాలయాలు మంజూరయ్యాయి. ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, కరకగూడెం, బూర్గంపాడు, భద్రాచలంలో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉంది. 6, 7 తరగతులు మంజూరైనందున ప్రతీ తరగతిలో 40 మందికి అవకాశం ఉంది. ఈ అయిదు చోట్ల కలిపి 400 మందిని చేర్పించుకోవాలి. ఇదే ఇప్పుడు సవాల్‌గా మారింది. కేజీబీవీ విధానం మంచిదే అయినప్పటికీ ఈ తరుణంలో చేరేవారు చాలా అరుదు. అన్ని సామాజిక వర్గాల వారు చేరొచ్చని చెబుతున్నప్పటికీ ఇప్పటికే చాలామంది గురుకులాల్లో ప్రవేశాలు పొందారు. వసతి గృహాలలో చేరారు. ఇలాంటి వారిని గందరగోళానికి గురిచేసి కస్తూర్బాలో చేర్చుకునేందుకు తాత్కాలిక ఉపాధ్యాయులు బడిబాట చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రాపవుట్లను చేర్పించుకోవాల్సి ఉంది. బడి మానేసిన వారికి ఈ ప్రవేశాలు కల్పించాలి. విద్యా వ్యవస్థకు సంబంధించిన చట్టాలను పరిగణలోకి తీసుకుని వారి వయస్సు ఆధారంగా ప్రవేశాలు కల్పించాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు ఆంగ్లమాధ్యమంలో చేరేవారు అంతకు ముందు తెలుగు మాధ్యమంలో చదివి ఉంటే తిప్పలు తప్పవు. అధికారులు మాత్రం తమ పలుకుబడిని ఉపయోగించి నిబంధనలకు నీళ్లొదిలారు. ఇప్పటికే చదువుతున్న వారిని ఆయా పాఠశాలల్లో మాన్పించి వీటిలో ప్రవేశాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బూర్గంపాడులో 45 మంది విద్యార్థినీలను గుర్తించినప్పటికీ తరగతులు ఆలస్యం కావడంతో కొంతమంది వేర్వేరు చోట్ల చేరారు. వారిని మళ్లీ వెనక్కి రప్పించాలని ప్రయత్నిస్తున్నారు. ఇదే జరిగితే వారి ధ్రువీకరణ పత్రాలలో నమోదు గందరగోళంగా ఉండే వీలుంది.

ఎందుకీ హైరానా

కొత్తగా మంజూరైన విద్యాలయాలకు శాశ్వత భవనాలు లేవు. అందుబాటులో ఉన్న వాటిని బాగు చేయించేందుకు రూ.5 లక్షలు చొప్పున నిధులు వచ్చినట్లు సిబ్బంది తెలిపారు. ఈ పరిస్థితుల్లో 50 ఏళ్ల చరిత్ర ఉన్న భద్రాచలం బాలికోన్నత పాఠశాలపై అధికారుల కన్ను పడింది. ఇక్కడ 6-10వ తరగతి వరకు బోధన సాగుతుండగా సుమారు 450 మంది విద్యార్థినీలు ఉన్నారు. వీరికి 22 గదులు ఉండగా ఇందులో కొన్ని కురుస్తున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంకొన్ని గదులు అవసరం. వీరి అవసరాలను తీర్చాల్సిన అధికారులు ఇక్కడి మూడు గదులను స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారులతో ఎందుకొచ్చిన గొడవనుకున్నారో ఏమోగానీ ఈ పాఠశాల నిర్వాహకులు విద్యార్థినీలను వరండాలో కూర్చోపెట్టి బోధిస్తూ ఆ గదులను అప్పగించారు. వర్షం వస్తే వీరి బాధ దేవుడికే తెలియాలి. ఈ గదులను అప్పగించడం వల్ల ఇంకో సమస్య తలెత్తింది. మధ్యాహ్న భోజన పథకంలోని బియ్యం ఇతర సామగ్రిని భద్రపర్చుకునే దారిలేకుండా పోయింది. వంట షెడ్డు ఉన్నప్పటికీ సిమెంట్ కిటికీలతో ఇబ్బందులు తప్పవు. అన్నింటికీ మించి బాలికోన్నత పాఠశాలలోని కొంత మందికి టీసీలు ఇప్పించి వీరిని కస్తూర్బా విద్యాలయంలో చేర్పించుకునేందుకు చర్చలు సాగిస్తున్నారు. మూడు గదుల ప్రాంగణంలో హడావుడిగా మరమ్మతులు చేస్తున్నారు. భద్రాచలం కస్తూర్బా కోసం ఐటీడీఏ వైపు కొంత స్థలం కేటాయించి రూ.2.7 కోట్లను మంజూరు చేసినప్పటికీ ఈ పనులు వచ్చే ఏడాదికి అందుబాటులోకి వస్తాయి. అప్పటి వరకు బాలికోన్నత పాఠశాలలోనే దీనిని నిర్వహించడం వల్ల ఎవరకి ఏమేర ప్రయోజనం కలుగుతుందో తేలాల్సి ఉంది. బాలికోన్నత పాఠశాలలో ఏళ్ల తరబడి సరిపడా ప్రహరీ లేకపోవడం సమస్యగా ఉన్నప్పటికీ పట్టించుకోని అధికారులు అసలు విద్యార్థినీలే లేని కస్తూర్బా కోసం ఇంత హైరానా పడుతుండడం విశేషం.

త్వరలో కస్తూర్బా కేంద్రాలు ప్రారంభం: డీఈవో హయగ్రీవాచార్య

గతం నుంచి ఉన్న కస్తూర్బా విద్యాలయాలు సజావుగా సాగుతున్నాయి. కొత్తగా మంజూరైన అయిదు విద్యాలయాలను త్వరలో ప్రారంభిస్తాం. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. విద్యార్థినీలు ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకుని ఆంగ్ల మాధ్యమంలో చేరాలని కోరుతున్నాం. భద్రాచలం బాలికోన్నత పాఠశాలలో తాత్కాలికంగానే ఏర్పాట్లు చేస్తున్నాం. శాశ్వత ప్రాతిపదికన స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసినందున రానున్న కాలంలో అక్కడే కేజీబీవీ నడుస్తుంది. ఇదే విషయమై ఎంఈవో కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. బూర్గంపాడు, భద్రాచలంలో విద్యాలయాలను సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పాఠశాలల్లో చదివే వారిని మాన్పించి వీటిలో చేర్పించేది ఉండదన్నారు.




బాలికోన్నత పాఠశాలలో ప్రారంభం కానున్న కస్తూర్బా విద్యాలయం

వ్యవసాయ మార్కెట్ ధరలు

	కనిష్ఠధర	గరిష్ఠధర
పత్తి	3800	5000
పెసలు	3000	4600
కందులు	3800	4350

బ్రాయిలర్ ధరలు



వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	84
రిటైల్ ధర	99
చికెన్ విత్ స్కిన్	139
చికెన్ స్కిన్‌లెస్	163

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

అధికారులకు కలెక్టర్, సీపీ ఆదేశం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ లోకేశ్‌కుమార్, సీపీ తఫ్సీర్ ఇక్బాల్ అధికారులను ఆదేశించారు. పోలీస్, నగర పాలక సంస్థ అధికారులతో కలెక్టరేట్‌లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో రహదారుల విస్తరణతోపాటు పార్కింగ్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, విద్యుద్దీకరణ పనులను ప్రాధాన్యతగా తీసుకుని సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. మయూరి సెంటర్ నుంచి జిల్లా పరిషత్ వరకు ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు వైరారోడ్, బైపాస్‌రోడ్‌లో తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించి పాదచారులకు ఆటంకం కలిగిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీపావళి పండుగ నాటికి నగరమంతా ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలోని అన్ని కూడళ్ల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సలహా కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.

పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులంతా విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే నిలపాలని, నిర్దేశిత ప్రదేశంలో కాకుండా ఇతర ప్రదేశంలో పార్కింగ్ చేస్తే అపరాధ రుసుం విధిస్తామని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలు, ద్విచక్ర వాహనాలను తీసుకెళ్లే యంత్ర వాహనం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కేటాయించాలని కోరారు. సమావేశంలో డీసీపీ సురేశ్ కుమార్, ఏసీపీ గణేశ్, ట్రాఫిక్ సీఐ నరేశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సీఐలు పాల్గొన్నారు.

నేడు బాస్కెట్ బాల్ ఎంపిక

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: సబ్‌జూనియర్ జిల్లా బాస్కెట్ బాల్ ఎంపికలు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి రమణయాదవ్ తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు వయస్సు ధృవీకరణ, ఆధార్ పత్రాలు తీసుకుని సాయంత్రం మూడు గంటలకు పెవిలియన్ మైదానానికి రావాలని కోరారు.

ఆకట్టుకున్నా ఆదరించరేం?

ప్రదర్శనలకే పరిమితమవుతున్న జిమ్నాస్టిక్స్ | శిక్షణ కేంద్రంలో సౌకర్యాల కల్పనపై నిర్లక్ష్యం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే



జిమ్నాస్టిక్స్ క్రీడాంశాన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా సమాజం మాతృక్రీడగా నామకరణం చేసింది. ఎందుకంటే జిమ్నాస్టిక్స్‌లో శిక్షణ పొందిన క్రీడాకారులు మరే ఇతర క్రీడాంశాన్ని ఎంచుకున్నా అవలీలగా అందరికంటే ముందుంటారని శాస్త్రీయంగా నిరూపించారు. ఇంతటి ఘన కీర్తి ఉన్న జిమ్నాస్టిక్స్ శిక్షణా కేంద్రం మంచి ఫలితాలతో ఖమ్మం సర్దార్‌పటేల్ స్టేడియంలో కొనసాగుతోంది. దశాబ్దాల చరిత్ర ఉన్న ఇక్కడి శిక్షణా కేంద్రంలో అసౌకర్యాలు, ఇరుకు ప్రాంగణం, ఇతర సమస్యలతో క్రీడాకారులు ఒక దశకే పరిమితమౌతున్నారు. పైగా ఈ క్రీడాకారులు ఎక్కడ ప్రభుత్వ కార్యక్రమం జరిగినా విన్యాసాలు ప్రదర్శిస్తూ మెప్పు పొందుతున్నారు. వీరిని పొగుడుతున్న నాయకులు, అధికారులు వీరి దుస్థితిని చూడటంలేదు. దీంతో ఎంతో ఉజ్వల భవిష్యత్తును ఆశించి జిమ్నాస్టిక్స్ రంగాన్ని ఎంచుకుంటున్న చిన్నారులు విసిగి పోతున్నారు. ఇలాంటి పరిణామాలు అంతర్జాతీయ క్రీడాంశం జిమ్నాస్టిక్స్ జిల్లా గారడీగా మారుతుందనే ఆవేదన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

దీపా కర్మాకర్ స్ఫూర్తితో..

భారత దేశంలో అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ క్రీడాకారులు రూపొందడం సాధ్యం కాదని చేసిన వాదనలను అంతర్జాతీయ జిమ్నాస్టు దీపాకర్మాకర్ పటాపంచలు చేసింది. సదుపాయాలు, అందుకు తగిన ఆధునిక శిక్షణలు ఉంటే క్రీడాకారులు ఎదిగి వస్తారని దీపకర్మాకర్ నిరూపించింది. భారత క్రీడా ప్రాధికార సంస్థ పరిధిలో ఉన్న స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ శిక్షణా కేంద్రం దీపాకర్మాకర్ ఎదిగి వచ్చిన తీరుతో పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉంది. అలాంటి సదుపాయాలు, మెరుగైన శిక్షణా వ్యవస్థ ఖమ్మం జిల్లాలో అందుబాటులోకి వస్తే ఆమె లాంటి మెరికలు ఎదిగి వచ్చే అవకాశం ఉందని నిపుణులు ఇప్పటికే పలుమార్లు సూచించారు. అలాంటి ప్రయత్నం ఖమ్మంలో జరగడంలేదు. దీంతో శిక్షణా కేంద్రంలో శిక్షణలో ఉన్న క్రీడాకారులు ప్రాథమిక ప్రతిభకే పరిమితమౌతున్నారు. జిమ్నాస్టిక్స్ విన్యాసాలు ఆకట్టుకునే విధంగా ఉంటాయి. దీంతో ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రముఖులు పాల్గొనే అన్ని సందర్భాల్లోనూ జిమ్నాస్టిక్స్‌ను ప్రదర్శనాంశంగా మార్చారు. ఇలాంటి పరిణామాలు అంతర్జాతీయ క్రీడాంశం జిమ్నాస్టిక్స్‌ను గారడీ విన్యాసాల మాలికగా మలుస్తున్నాయి.

ఆగిపోయిన శిక్షణ కేంద్ర భవనం

ఖమ్మం స్టేడియంలో ప్రత్యేక జిమ్నాజియం ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుచే శంకుస్థాపన చేయించారు. వెంటనే పనులు ప్రారంభం అయ్యాయి. కొంత నిర్మాణం తర్వాత పనులు ఆగిపోయాయి. ఇలా మూడేళ్లయినా నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. టెండర్లు వస్తున్నాయ్ పోతున్నాయని అధికారులు ఎప్పటికప్పుడు మాటలు చెబుతున్నా మూడేళ్లుగా మూలన పడిన నిర్మాణాల్లో కదలిక రాలేదు. ఇప్పటికే కొనసాగుతున్న శిక్షణా కేంద్రంలోనూ వసతులు అంతంత మాత్రమే. రాష్ట్రంలోనే పేరొందిన సీనియర్ శిక్షకుడు ఉన్నప్పటికీ ఇక్కడికి శిక్షణకు వస్తున్నవారి సంఖ్యకు ఉన్న ఒక్క శిక్షకుడికి పొంతన కుదరడంలేదు. స్థాయిగల శిక్షణ దిశగా దృష్టిసారించే వ్యవస్థ లేనందున క్రీడాకారుల ప్రతిభ ప్రాథమిక స్థాయిని దాటడంలేదు. ఇటీవల కాలంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జిమ్నాస్టిక్స్ అంశాన్ని ఇక్కడి క్రీడాకారులను స్థాయిగల ప్రభుత్వ కార్యక్రమాలు, ఉన్నతాధికారులు, మంత్రులు పాల్గొనే వేదికల్లో ప్రదర్శనలు ఇప్పిస్తోంది. ఏటా పోలీస్ పెరేడ్ మైదానంలో అన్ని ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధిని ప్రదర్శిస్తుండగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ప్రదర్శించి అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. ఇలాంటి చర్యలవల్ల నాయకులు, ఉన్నతాధికారుల వద్ద శాఖకు మంచి గుర్తింపు ఉంటున్నా అంతర్జాతీయ స్థాయే లక్ష్యంగా ఉన్న క్రీడాకారులు సదుపాయాలేమితో కుంగిపోతున్నారు. విలువిద్య క్రీడాంశం అభివృద్ధి కోరుకుంటూ క్రీడా శిక్షణ కేంద్రం(ఎస్‌టీసీ)లో భాగం చేయాలనే ప్రయత్నం ప్రారంభించింది. ఇప్పటికే ఒక స్థాయిగల 40 జిమ్నాస్టులు ఉన్న జిమ్నాస్టిక్స్ విభాగాన్ని కూడా ఎస్‌టీసీ పరిధిలోకి తెస్తే మంచి ఫలితాలు అందివస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.



మంత్రి నుంచి అభినందనలు అందుకుంటున్న జిమ్నాస్టిక్స్ బృందం

అభ్యుదయ శక్తిగా టీమాస్ ఎదగాలి

సమానత్వాన్ని సమాధి చేస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలి

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: 'మూడున్నరేళ్లుగా రాష్ట్రాన్ని శూన్యం వరించింది. బడుగు, బలహీన, గిరిజన వర్గాల్లో అసంతృప్తి నిండింది. పేదల బతుకులు కుంటుపడిపోతున్నాయి. అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతోంది. సమానత్వం సమాధి అయింది. సామాజిక తెలంగాణ మరుగున పడిపోతుంది. వీటన్నింటిని ఛేదించుకొంటూ కుటుంబ పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం విముక్తి చెందాలంటే అభ్యుదయశక్తిగా టీమాస్ ఫోరం ఎదగాలి' అని సామాజిక తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఉద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా టీమాస్ ఫోరంను విస్తరింపజేస్తూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ, మహిళా సాధికారత సాధన కోసం, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం విరిగి నలిగిపోతున్న జనంలోని మనోవేదన నుంచి ఆవిర్భావించిందే టీమాస్‌ఫోరం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీమాస్‌ఫోరం ఆవిర్భావ సభ శనివారం కొత్తగూడెంలో జరిగింది. తొలుత పాతబస్‌డిపో నుంచి పెద్ద ఎత్తున 186 సామాజిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సభ్యులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎంజీరోడ్ మీదుగా కొత్తగూడెం క్లబ్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటైన సభలో వక్తలు మాట్లాడారు. రాష్ట్రంలో తెరాస చిట్‌ఫండ్ సంస్థగా మారిపోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో 3500 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. గిరిజనులు భూముల కోసం జైళ్లపాలవుతున్నారన్నారు. నియంతృత్వంతో ప్రశ్నించే తత్వాన్ని అణిచివేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడంలేదని దుయ్యబట్టారు. అందుకే పాలకులు చలిచీమల్లా భావిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని సంఘాలు ఏకమై సామాజిక తెలంగాణే లక్ష్యంగా పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేసీఆర్ ప్రజాసంక్షేమం కోసం జీవోలు జారీచేస్తే కోర్టులు కొట్టేస్తున్నాయనే భ్రమలో ప్రజలను ఉంచుతున్నారన్నారు. కోర్టులు కొట్టేసేలా జీవోలను కేసీఆర్ తయారు చేయిస్తున్నారనే వాస్తవాన్ని గమనించాలన్నారు. అట్టడుగు వర్గాల కోసం మాత్రమే టీమాస్‌ఫోరం తలపడుతుందన్నారు. బంగారు కిరీటాలు ధరించి మెరిసిపోయే తెలంగాణ తల్లి మాకొద్దు.. నిజమైన తెలంగాణ తల్లి అంటే చాకలి అయిలమ్మ అంటూ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. సభలో కమిటీ సభ్యులు గద్దర్, తమ్మినేని వీరభద్రం, జాన్‌వెస్లీ, ప్రొఫెసర్ ప్రభంజన్‌నాయక్, మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శోభన్‌నాయక్ 186 సంఘాలకు చెందిన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన ఆటాపాటా: కళాకారులు ప్రదర్శించిన ఆటాపాటా కార్యకర్తలను అలరించింది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాస్తవ పరిస్థితుల్లో కొనసాగుతున్న అరాచకాలను కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ కళాకారులు గీతాలతో చైతన్య పరిచారు. కాళ్లకు గజ్జలు కట్టి ఆటలతో అదరకొట్టారు. వీరికి గద్దర్ తోవడంతో వేదిక ఊగిపోయింది. ప్రధానంగా టీమాస్‌ఫోరం ఆవిర్భావ క్రమాన్ని సారంశంగా తీసుకుని కళాకారులతో గద్దర్ కళానాటికను ప్రదర్శింపచేశారు. తలపై టోపీలు, కండువలు మారుతున్నాయే కానీ పాలన మారడం లేదనే సందేశాన్ని అందించారు. సామాజిక తెలంగాణ సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలంటూ కళాకారుల ప్రదర్శన రూపంలో తెలియచేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలను గద్దర్ అభినందించారు. సభలో గద్దర్ తనదైన శైలిలో హాస్యాన్ని పండించారు. అదే శైలిలో చురకలు అంటించారు. తనదైన ముద్ర వేసుకున్న మాటకారితనంతో వ్యంగ్యాస్త్రాలను చాలా సున్నితంగా సంధిస్తూనే కార్యకర్తలను ఉత్సాహపరిచారు. 'అబ్బా..! ఎంత ముచ్చటగా ఉన్నారో మన నాయకులన్నలు. కన్నుల పండుగలా ఉంది. ఎక్కడా ఒక్కటి కాలేనివారంతా ఇక్కడ ఒక్కటయ్యారు. చాలా బాగుంది ఈ ఐక్యత' అంటూనే.. అంతా బాగానే ఉంది కానీ పుసుక్కున ఏ ఎన్నికలో వస్తే అటో, ఇటో పోకుండ్రీ..! అంటూ నవ్వులు కురిపిస్తూనే చలోక్తులు పలికించారు. దాంతో సభకు హాజరైన వేలాదిమంది ఒక్కసారిగా నవ్వుల వర్షం కురిపించారు. వేదికపై ఉన్న నాయకులు సైతం తప్పట్లతో నవ్వుల సవ్వడులొలికించారు. ఐక్యంగా ఉంటే కలిగే లాభాలను తన గీతాలతో వివరించారు. సమైక్యంగా కలిసి అడుగేస్తే ప్రభుత్వం గుండెల్లో పిడుగులు కురిపించే సత్తా వస్తుందనే భావనతో కూడిన ప్రసంగాన్ని కొనసాగించారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న టీమాస్ ఫోరం కమిటీ సభ్యులు



ప్రజాసంఘాల పట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరును కళారూపంలో ప్రదర్శిస్తున్న గద్దర్, కళాకారులు

పెద్దాసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: పెద్దాసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సీపీఐ నగర నాయకులు సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలను పరిశీలించి అధికారులకు విన్నవించారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆపార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు మహ్మద్ సలాం ఆరోపించారు. స్కానింగ్ సేవలు అందుబాటులో లేకపోవడంతో రోగులను బయటకు పంపిస్తున్నారన్నారు. సూపరింటెండెంట్‌కు ఆసుపత్రిలో సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు యానాలి సాంబశివరెడ్డి, గాదె లక్ష్మీనారాయణ, సైదా, సతీష్‌రెడ్డి, రహ్మాన్, హనీఫ్, మురళీకృష్ణ, గిరి పాల్గొన్నారు.

సత్తుపల్లి

ముత్తగూడెంలో జోనల్ క్రీడలు


సత్తుపల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం ముత్తగూడెం ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో పాఠశాల స్థాయి జోనల్ క్రీడలు సాగనున్నాయి. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు మండలాల స్థాయిలో ఈ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు తమను సంప్రదించాల్సిందిగా జోనల్ క్రీడల కన్వీనర్, కోకన్వీనర్ యాకూబ్, ముస్తఫాలు తెలిపారు.

బాధిత కుటుంబానికి సండ్ర పరామర్శ

కల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక మేజరు పంచాయతీ పరిధిలోని దోసపాటి మంగతాయారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ఎమ్మెల్యే సండ్ర హాజరై ఆమె చిత్రపటం వద్ద నివాళులు అర్పించి బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.


సత్తుపల్లిలో మట్టి గణపతికి ఎంఎల్ఏ సండ్ర పూజలు


అన్నదాన కార్యక్రమంలో సత్తుపల్లి సీఐ, ఎస్సై


సత్తుపల్లిలో వనగణనాథుడి అలంకరణ..



బెటాలియన్‌లో పూజలు చేస్తున్న కమాండెంట్ రాంప్రకాశ్ దంపతులు

ఓ బొజ్జ గణపయ్య.. నీబంటు మేమయ్య!

సత్తుపల్లి నియోజకవర్గంలో ఘనంగా పూజలు


గోపాలకుంటలో గణపతికి పూజలు చేస్తున్న గ్రామస్థులు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలో భక్తులు గ్రామగ్రామాన మండపాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు చవితి విశిష్టతను భక్తులకు వివరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయక పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేసి, సెట్టింగులు, విద్యుత్తు దీపాలతో అలంకరించారు. సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం సత్తుపల్లిలో కోదండ రామాలయం, మసీదు రోడ్ , శ్రీకృష్ణమందిరం తదితర చోట్ల ఏర్పాటు చేసిన ఉత్సవాలను ప్రారంభించారు. ప్రసన్న గణపతి క్షేత్రం, కృష్ణమందిరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సత్తుపల్లి సీఐ వెంకట నరసయ్య, ఎస్సై వసంతకుమార్‌లు జవహార్ నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రసన్న గణపతి క్షేత్రంలో 14 అడుగుల మట్టి గణనాథుణ్ణి తామర పుష్పాలతో అలంకరించారు. కోదండ రామాలయంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో టాలెంట్ స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని బెటాలియన్ డీఎస్పీ క్షత్రియా నాయక్ ప్రారంభించారు. జలగం నగర్, వెంగళరావునగర్, హనుమాన్ నగర్, సిద్ధారం రోడ్, అంబేడ్కర్ నగర్, ఎన్టీఆర్ నగర్, మెట్టాంజనేయ స్వామి ఆలయం తదితర చోట్ల మండపాలు ఏర్పాటు చేశారు.



సత్తుపల్లి, న్యూస్‌టుడే: స్థానిక కోదండ రామాలయంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం 14 అడుగుల మట్టి వినాయకుడిని 'వన గణనాథుడి'గా అలంకరించారు. వెలగ, మర్రి, చెరుకు, జమ్మి, మారేడు, గిరిక తదితర రకాల ఆకులు, కొమ్మలతో ఈ అలంకరణ చేశారు.

తల్లాడ, న్యూస్‌టుడే: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు వాడవాడలా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తల్లాడతో పాటు అన్ని గ్రామాలలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సందడిగా సాగుతున్నాయి. దేవాలయాల వద్ద, గ్రామ ప్రధాన కూడళ్లలో గణనాథుడ్ని ఏర్పాటు చేసి దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు.

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉన్న అన్ని గ్రామాల్లో భక్తులు మండపాలను ఏర్పాటు చేసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ఆవరణలోని శివాలయం వద్ద గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి కమాండెంట్ బి. రాంప్రకాశ్ దంపతులు పూజలు చేశారు. కార్యక్రమంలో సహాయ దళాదిపతులు ఎల్‌సీ. నాయక్, ఎస్. శ్రీధర్‌రాజా, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గౌరిగూడెం యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో గణేశ్ మండపాన్ని ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. సిద్ధారం ఎస్సీ కాలనీలో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చచేశారు. మండలంలో సుమారు 100 కు పైగా గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు.

వేంసూరు, న్యూస్‌టుడే: వేంసూరు మండలంలో 28 గ్రామాల్లో 84 గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. వేంసూరులో నెహ్రూ సెంటర్‌లో పార్వతీ పరమేశ్వరులు తనయుడు తనయుడు గణపతిని ఒడిలో కూర్చోబెట్టుకుని ఉన్న విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. వేణుగోపాలస్వామి ఆలయంలో, బీసీకాలనీ, శివాలయం, దిబ్బలబజారు, కమ్మబజారు రామాలయం వద్ద గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. నెహ్రూ సెంటరులో రామాలయం వద్ద బాలబాలికలు చిట్టిగణపతి విగ్రహం ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. మర్లపాడు సెంటరులో, పాతూరు ఆంజనేయస్వామి ఆలయంవద్ద, మధ్యబజారులో, బీసీకాలనీ, కురుమగూడెం రామాలయం వద్ద వినాయకురి విగ్రహాలు ప్రతిష్ఠించారు. విగ్రహాల ప్రతిష్ట, ఊరేగింపు, నిమజ్జనం తదితర కార్యక్రమాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా అదనపు బలగాలను ఏర్పాటు చేశారు.


మిట్టపల్లిలో వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

కల్లూరు, న్యూస్‌టుడే: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామగ్రామాన మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయ చెక్కర పరిశ్రమలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు చేశారు. కల్లూరులో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు వద్ద పూజలు నిర్వహించారు. గోపాలకుంటలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

డీవైఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: డీవైఎఫ్ఐ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు. మండల పరిధిలోని సిద్ధారంలో నిర్వహించిన ఆ సంఘం మహా సభలో అధ్యక్షుడిగా పర్సా చిట్టిబాబు, కార్యదర్శిగా తోటకూరి లక్ష్మణరావును ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఐనాల నాగేశ్వరరావు, జాజిరి శ్రీనివాసరావు, రావుల రాజబాబు, మహేశ్, వెంకటేశ్వరరావు, నాగేంద్రబాబు, మస్తాన్ పాల్గొన్నారు.


డీవైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పర్సా చిట్టిబాబు, లక్ష్మణరావు

ప్రధానమంత్రిని కలిసైనా బైపాస్‌ను సాధిస్తాం

ఎంపీ పొంగులేటి

కల్లూరు,న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రజా క్షేమం, అభివృద్ధి అజెండాగా పనిచేస్తోందని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణపురంలో శుక్రవారం ఎంపీ స్వగృహంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు,పెనుబల్లి, సత్తుపల్లి వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేటనుంచి ఖమ్మం మీదిగా అశ్వారావుపేట వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి వల్ల వైరా, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లిలో 200 అడుగుల విస్తరణవల్ల తమ ఉపాధికోల్పోతున్నామని ఆయా మండలాల ప్రజలు ఎంపీపొంగులేటిని కలసి సమస్యను విన్నవించుకున్నారు. ఈ అంశంపై తాను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మంత్రితో మాట్లాడతామని, అవసరం అయితే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ప్రధాని మోదీని కలసి అయినా బైబాస్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నూరు శాతం బైపాస్ వచ్చేలా అన్ని ప్రయత్నాలు చేస్తామని బాదితులకు పూర్తిగా ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో దిశా సభ్యులు మట్టాదయానంద్ విజయ్‌కుమార్, లక్కినేని రఘు, కీసర వెంకటేశ్వరరెడ్డి, తుమ్మలపల్లి రమేశ్, కోటగిరి సుధాకర్ బాబు, చెక్కిరాల మోహన్‌రావు, కొటగిరి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నీలి కిరోసిన్ పట్టివేత

కల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక మేజరు పంచాయతీకి చెందిన రేషన్ దుకాణం-1కు ఎదురుగా ఉన్న మిల్లులో 750 లీటర్ల నీలి కిరోసిన్ ఉన్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సదానిరంజన్ గుర్తించారు. కల్లూరులో శనివారం నిర్వహిస్తున్న దాడుల్లో భాగంగా నీలికిరోసిన్ లభ్యమైంది. నీలి కిరోసిన్‌ను సివిల్‌సప్లై డీటీ బండారు మురళీకృష్ణ, స్థానిక ఆర్ఐ చిరంజీవికి టాస్క్‌ఫోర్స్ అధికారులు అప్పగించారు. రెవెన్యూ అధికారులు దుకాణం నెం.1 నడుపుతున్న అడపాల పద్మపై 6ఎ కేసు నమోదు చేశారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై కర్ణాకర్, వీఆర్వో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


నీలి కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్న డీటీ బండారు మురళీకృష్ణ, ఆర్ఐ రవికుమార్

సత్తుపల్లి

సప్తపది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన పళ్లాలు పంపిణీ

వీఎం బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: వీఎం బంజర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సప్తపది లయన్స్ క్లబ్ ఆఫ్ వీఎం బంజర్ ఆధ్వర్యంలో శనివారం 100 మంది విద్యార్థులకు భోజన పళ్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్, క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి జనార్దన్ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి అబ్దుల్‌సలాం, కోశాధికారి పోట్రు వెంకటేశ్వరరావు, బాబురావు, జయరాం, మంగపతిరావు, రాజు, శ్రీనివాసరావు ఉన్నారు.


తల్లాడ: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీపద్మావతి


సత్తుపల్లి: థెరీసా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం


వెంకటాపురంలో బ్యాగుల పంపిణీ

సమాజసేవకు నిర్వచనం మదర్ థెరీసా

సత్తుపల్లి, న్యూస్‌టుడే: 'సమాజసేవకు మదర్‌థెరీసా కొత్త నిర్వచనం ఇచ్చారు. చిన్న వయసు నుంచి జీవితాంతం సమాజసేవకు ఆమె చేసిన కృషి అభినందనీయం' అని పలువురు వక్తలు గుర్తుచేసుకున్నారు. మదర్‌థెరీసా జయంతి వేడుకలు శనివారం సత్తుపల్లిలో ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంట ఆమె నిలువెత్తు విగ్రహానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ అమ్మతో సమానురాలైన థెరీసా దైవ సమానురాలుగా కొనియాడారు. సత్తుపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, గంధ్ర విజయసారథిరెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, కొత్తూరు సత్యనారాయణ, జంగాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రజ్ఞావేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రామిశెట్టి సుబ్బారావు, వేము రత్నాకర్, గాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చైతన్య మహిళా మండలి మట్టా ఆరోగ్యం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

తల్లాడ, న్యూస్‌టుడే: మానవతామూర్తి, భారతరత్న మదర్‌థెరీసా 107వ జయంతిని శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. మదర్ ప్రేయర్ ఫౌండేషన్, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్‌థెరీసా జయంతి వేడుకలు సాగాయి. ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిల్డ్రన్ గిఫ్ట్‌హోం చిన్నారులు గేయాలాపన చేశారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలను ఎంపీపీ లక్ష్మీపద్మావతి, జడ్పీటీసీ సభ్యుడు మూకర ప్రసాద్, ఎంఈవో నెమ్మకంటి దామోదరప్రసాద్, మండల వైద్యాధికారి ఐ.మోత్యా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మదర్‌ప్రేయర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వి.ఎల్.బాబురావు, మేరిరాణి, జె.విజయదాస్, వి.ప్రభాకర్, దాసరి వీరభద్రరావుయూత్‌క్లబ్, ఐడియా సేవాసంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గిదేవర అజయ్‌కుమార్,గాదె కృష్ణారావు, దాసరి కృష్ణారావు, అద్దంకి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం గ్రామంలోని లూర్ధుమాత ఉన్నత పాఠశాలలో భారతరత్న మదర్‌థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరీసా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఎలిజబెత్ తుమ్మా, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నంబూరి నారాయణరావు, దాసరి శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(వేంసూరు), న్యూస్‌టుడే: ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ థెరీసా సూక్తిని స్ఫూర్తిగా తీసుకున్న అరిశేపల్లి సుజాత శ్రీనివాసరావు దంపతులను మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు అభినందించారు. అరిశేపల్లి సుజాత, శ్రీనివాసరావు దంపతులు మదర్ థెరీసా జయంతి సందర్భంగా మండల పరిధిలోని వెంకటాపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో 40మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన పాఠశాల బ్యాగులు వితరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వరరావు, సర్పంచి పలగాని అప్పారావు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు రాంబాబు, పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయుడు సుధాకరరెడ్డి, పాస్టర్ ఏసుపాదం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలను అతిథులు అభినందించారు.

వీఎం బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం వీఎం బంజర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదర్శ లయన్స్ క్లబ్ ఆఫ్ వీఎం బంజర్ ఆధ్వర్యంలో శనివారం మధర్‌థెరీసా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఈవో ప్రభుదాస్, రీజియన్ ఛైర్మన్ జెన్నారెడ్డి నరసింహారెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు జెన్నారెడ్డి విజయ, ఉమారాణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నీలాద్రిలో కొండబాల పూజలు


నీలాద్రీశ్వరుడికి అభిషేకం చేస్తున్న విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వర్‌రావు

పెనుబల్లి, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రమైన పెనుబల్లి మండలం నీలాద్రీలోని నీలాద్రీశ్వరుడిని శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పీవీ రమణ ఆలయ గౌరవ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించారు. పూజ అనంతరం కోటేశ్వరరావును సన్మానించారు. అనంతరం ఆలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమావేశంలో ఆలయ గౌరవాధ్యక్షుడు పార్థసారథిరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, వైస్ ఎంపీపీ చెక్కిలాల లక్ష్మారావు తదితరులున్నారు.

ప్రజా సమస్యలు గాలికొదిలేశారు: లక్కినేని

తల్లాడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెరాస పార్టీలో వర్గపోరుతో ప్రజా సమస్యల గురించి ఆ పార్టీల ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైకాపా జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు విమర్శించారు. తల్లాడ మండలం కుర్నవల్లిలో శనివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ అధికార పార్టీలో ప్రస్తుతం మంత్రి, ఎంపీల నడుమ ఆధిపత్య పోరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రజా సమస్యల్ని నేతలు గాలికొదిలేశారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు దారెల్లి అశోక్, సూర్యనారాయణరెడ్డి, అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, గూడురు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు గోడ పత్రాల ఆవిష్కరణ

వీఎం బంజర్(పెనుబల్లి), న్యూస్‌టుడే: పెనుబల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (ఎస్‌పీఎస్) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సీపీఎస్ రద్దుకు జరిగే ధర్నా కార్యక్రమ గోడ ప్రతులను శనివారం ఆవిష్కరించారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహారావు మాట్లాడుతూ నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాస్, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీవీ రామారావు, సీపీఎస్ సంఘ నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, కె.రంగాబాబు, టీఎస్‌యుటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, కె.చినరాము, కిషన్, హనుమంతు, ఎన్‌హెచ్ ప్రసాద్, రాంబాబు, బి.వనిత, జె.పద్మ తదితరులు పాల్గొన్నారు.


గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

41 వేల మందికి ఎంఆర్ టీకాలు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: ప్రాణాంతకమైన తట్టు, పొంగు నుంచి రక్షించే మీజిల్స్-రుబెల్లా టీకాను సత్తుపల్లి డివిజన్‌లో ఇప్పటికి 41,002 మందికి వేసినట్లు డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో బాస్కర్ నాయక్ తెలిపారు. శనివారం నియోజకవర్గంలో 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 60 కేంద్రాలలో 4,792 మందికి ఈ టీకాలు వేశారు. ఈ సందర్భంగా బాస్కర్‌నాయక్ మాట్లాడుతూ డివిజన్‌లో 77 వేల మందికి టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈనెల 17న ప్రారంభమైన ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనుందన్నారు. విద్యా సంస్థల్లో టీకాలు సందర్భంలో బడికి రాలేకపోయిన వారికి మరోమారు క్యాంపు నిర్వహిస్తామన్నారు.


పెనుబల్లి సామాజిక వైద్యశాలలో చిన్నారులకు ఎంఆర్ టీకా వేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

పెనుబల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి మండలంలో ఈ నెల 17 నుంచి మీజిల్స్(తట్టు),రూబెల్లా టీకాలు ప్రారంభించామని మండలంలో లక్ష్యం 13వేల మందికి ఈ టీకాలు వేయాల్సి ఉండగా శనివారం వరకు 7382 మందికి ఈ టీకాలు వేశామని మండల వైద్యాధికారిణి శాంతారాణి తెలిపారు. ఈ నెల 29 వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఈ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తామని 30 నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ ఎంఆర్ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. బడిబయట పిల్లలందరికీ అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్ ప్రకాశ్‌రావు, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి, నాగమణి తదితరులున్నారు.

త్వరలో అన్ని స్థాయిల్లో సీపీఎం మహాసభలు: పొన్నం

కొణిజర్ల, న్యూస్‌టుడే: సీపీఎం మహాసభలు త్వరలో గ్రామ శాఖ నుంచి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ వరకు దశల వారీగా నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. కొణిజర్లలో పార్టీ మండల సమావేశాన్ని చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి జరిగే మహాసభల్లో ప్రజా సమస్యలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని.. దీనికి అనుగుణంగానే భవిష్యత్తు పోరాటాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిరక్షణ కోసం ఈ నెల 28న చలో సాగర్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ, డివిజన్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, కుటుంబరావు, మండల నాయకులు దానయ్య, నారాయణ, ప్రసాద్, కృష్ణారావు, రామారావు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో కూరగాయల ధరలు

సత్తుపల్లి: టమాట : కిలో రూ 60, దొండ: 18, బెండ: 25, బీర: 15, పచ్చిమిర్చి:40, కాకరకాయలు: 30, క్యారెట్: 60, గోరుచిక్కుడు: 34, దోస: 20, ఆలు: 16, చేమదుంప: 30 , కంద: 40, బీట్‌రూట్: 36, కీర:24, ఉల్లి: 30, పొట్లకాయ: 10, అనపకాయ: 10, మునగ (ఒకటి) 3 , అరటి (ఒకటి): 6, ఆకుకూరలు (కట్ట): 3,

తినుబండారాల తయారీ దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: లైసెన్స్ లేని తినుబండారాల దుఖాణాలపై టాస్క్‌ఫోర్స్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. కల్లూరులోని పుల్లయ్య బంజర వీధిలో మిఠాయిలు తయారు చేస్తూ దుఖాణాలకు హోల్ సేల్‌లో విక్రయిస్తున్న తుంగమాయన్ దుఖాణంపై శనివారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ సీఐ సదానిరంజన్, ఎస్సై కర్ణాకర్, స్థానిక ఎస్సై పవన్‌కుమార్‌లు దాడులు నిర్వహించారు. అక్కడ తాయరీ అవుతున్న తినుబండారాలను పరిశీలించారు. లైసెన్స్ లేకపోవటంతో అక్కడ తినుబండారాలు తయారీకి ఉపయోగించే నూనె, తయారు చేసిన తినుబండారాల నమూనాలు సేకరించి ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు పంపించారు. అనంతరం ఎస్సై పవన్‌కుమార్ మిఠాయిలు, నూనె తదితర సామాగ్రిని సీజ్ చేశారు. తుంగమాయన్‌పై కేసు నమోదు చేశారు.


అనుమతులు లేకుండా తినుబండారాలు తయారు చేస్తున్న వ్యక్తులు, పక్కన సీఐ, ఎస్సైలు

EENADU THE WAY CLASSIFIEDS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696



Sai Kakatiya Auto Services Hyundai Authorised Service Center, GopalaPuram, Wyra Road, Khammam Since 1991. Phone: 08742-227536, Call: 9848440844



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజిల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

PACKERS & MOVERS

మీరు ఇల్లు మారుతున్నారా? అయితే మేమున్నాము.. గాయత్రి ప్యాకర్స్ అండ్ మూవర్స్, ఖమ్మం. Cell: 9247881187, 9393769347 (All Over India).

READYMADE & TEXTILES

సూరత్ శారీస్, మీనా కాటన్, బనారస్ శారీస్, డ్రస్ మెటీరియల్స్, నైటీలు, బ్లౌజులు, లైనింగ్, లెగ్గిన్స్, టాప్స్, హోల్ సేల్ వ్యాపారం. సూరత్ టెక్స్‌టైల్ ఏజెన్సీ, అజీజ్ స్ట్రీట్, ఖమ్మం. 9542737379



SPOKEN ENGLISH

ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు కొత్త బ్యాచ్‌లు ప్రారంభం. Vivekananda Institute of Human Excellence (VIHE), భద్రాద్రి బ్యాంక్ పైన, నెహ్రూనగర్, ఖమ్మం. Cell: 9885707290, 8466056999

థియేటర్ ఆర్ట్ టెక్నిక్స్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించబడును. మేధ లాంగ్వేజ్ థియేటర్‌లో కొత్త బ్యాచ్ ప్రారంభించబడనుంది. NTR సర్కిల్ దగ్గర, బైపాస్ రోడ్, ఖమ్మం. Cell:9618298908, 08742-298989

HOME TUTIONS

City Home Tutions: Class I - X (State & CBSE), IIT All Subj. by Exp. Teachers (Welcome to Tutors) Cell: 9177043740, 9848190517

Venu Home Tutions. I to Inter All Subjects. EMCET, IIT, JEE, Spoken English Welcome to Tutors. Cell: 9581090860, 9059397379

Success Home Tutions. I - X (State & C.B.S.E, I.T.I) Inter All లకు 100% School / College Facultyతో హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. Wanted Tutors (M/F) Urgently. Cell: 9701167030

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

JOB TRAINING

నల్గొండలో ఉచిత శిక్షణ & ఉద్యోగావకాశం. ICA & రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 18-28 సం॥ వయస్సు గల 10th పాస్ SC/ST గ్రామీణ నిరుద్యోగ యువకులకు (DDUGKY) టాలీ అకౌంట్‌లో 3 నెలల ఉచిత హాస్టల్‌తో శిక్షణ & Job కల్పించబడును. ✆ 99853 43989.



సాయి ఆయుర్వేదం. కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, ఫిట్స్, మొలలు, పక్షవాతంకి ఆయుర్వేదిక్ చికిత్స కలదు. జూబ్లీపుర, ఖమ్మం. Cell: 9912353515



MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 9100720757



Kalyana/Z మ్యారేజ్ బ్యూరో, ఈవెంట్ మేనేజర్. అన్ని కులముల వారికి మొదటి, రెండవ సంబంధములు కుదర్చబడును. అన్ని పార్టీలకు, ఫంక్షన్‌లకు ఈవెంట్ ఆర్గనైజ్ చేయబడును. ఖమ్మం, సెల్: 9966212571



ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014



OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.



హైదరాబాద్‌లోని చుట్టు ప్రక్కల ప్లాట్లు కొనబడును. తుర్కాన్‌పేట, అబ్దుల్‌పూర్‌మెట్ట, బాట సింగారము, పెద్ద అంబర్‌పేట, కోహెడ, ఏనుమాముల, హయత్‌నగర్. Cell: 9392349072, 8919806653

FLAT FOR SALE

వైరా, K.K. Towersలో అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ కలవు. 100% లోన్ సౌకర్యంతో అమ్మబడును. ఖమ్మం కరుణగిరిలో అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ కలవు. Cell: 9247899339

ఖమ్మం, ఇల్లెందు రోడ్ SFS స్కూల్ సమీపంలో గణేష్ టవర్స్‌లో 1100 SFT, 20 ఫ్లాట్లు, ఒక్కక్కటి 26 లక్షలకు, ఇంటీరియల్ వర్క్‌తో నిర్మించి ఇస్తాము. 8919366331, 9010654474

ఖమ్మం పట్టణ నడిబొడ్డున బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్‌కు అతి దగ్గరలో వైరా రోడ్డులోని మెడినోవా వెనుకభాగాన ఉత్తర ఫేసింగ్ 134 చ॥గ॥ ఖాళీ స్థలం అమ్మబడును. సం॥ సెల్: 9885037833 (నో బ్రోకర్స్)

ఖమ్మం నెహ్రూనగర్, భవ్య సింధు రెసిడెన్సీ నందు 5th Floor, వాల్‌కేర్, సీలింగ్, కప్‌బోర్డ్స్ ఉన్నది అమ్మకమునకు కలదు. లోన్ సౌకర్యం కలదు. Cell: 9949515807

భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో ఇండిపెండెంట్ ఇళ్ళు, ప్లాట్లు చాతకొండలో సుమారు 3 ఎకరాల వ్యవసాయ భూమి (OC పట్టా) రిజిస్ట్రేషన్, అన్ రిజిస్ట్రేషన్ కొరకు సంప్ర॥ 7702552823, 8639647307

HOUSE FOR SALE

125 Sq.yards House (15 Years Old) For Sale At Gattayya Centre, Khammam. Contact: 9849245313

Medipally 133E/F 43L; Narapally 150E/F 45L; Peerjadiguda 167E/F 63L, 133W/F, 48L; 160N/F 60L. Dlx Houses.✆ 9059357008, 9440379452.

Prajay 2 BHK Indp Houses @ 22.54 L, Nr.Shamirpet @ Genome Valley Comp HMDA Approved Avail PMAY Binifits Upto 2.67 Lakhs Ph: 9121456758

ఖమ్మం వరంగల్ X రోడ్ సాయి ప్రభావత్ నగర్‌లో తూర్పు 133, తూర్పు 200, పడమర 150, పడమర 200, పడమర 133 గజాలు గల కట్టబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. Cell: 9492440300

ఇండ్లు అమ్మబడును. పాండురంగాపురం: 8886810261, సూర్యనగర్: 9908997559, రిక్కాబజార్: 9848182944, 9705979826

కొత్తగూడెం సింగరేణి హాస్పిటల్, విద్యానగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లిలో 45, 35, 30 లక్షలు, డబుల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, కార్ పార్కింగ్ గల ఇల్లులు, 200గ॥లు స్థలము అమ్మబడును. పదవీ విరమణ చేసిన వారికి అనుకూలం, శివరావు: 9395149706

ఖమ్మం, శ్రీసిటీ గేటెడ్ కమ్యూనిటీ నందు 15 లక్షల నుండి అపార్ట్‌మెంట్, 21 లక్షల నుండి ఇండిపెండెంట్ హౌజెస్, ఓపెన్ ప్లాట్స్ కలవు. 90% బ్యాంక్ లోన్, రెడిటూ ఆక్యుపై. Cell:9966188886

ఖమ్మం, సారథీనగర్, బైపాస్ రోడ్ దగ్గరలో ఉన్న 4 పోర్షన్‌ల H.No: 1-5-20/A గల ఇల్లు అమ్మకమునకు కలదు. Cont: 9849109803

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటిలో 2BHKఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నీష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్‌లోన్. Ph: 9059959696

ఖమ్మం బస్టాండ్ 1 కిలోమీటరు దూరం వెంకటేశ్వరనగర్ నందు 4 గదుల ఇల్లు 87 గజాలు 10 లక్షలకే అమ్మబడును (నో బ్రోకర్స్). సెల్: 9618170959

G+2 గ్రౌండ్‌ఫ్లోర్-2 షాప్స్ ఒక్కొక్క షాపు 34'x9', 1st ఫ్లోర్ రెసిడెన్షియల్ 2 బెడ్‌రూమ్స్ 1100 Sft, 2nd ఫ్లోర్ 2 బెడ్‌రూమ్స్ 1100 SFT, రెండు కార్లు పార్కింగ్ భవనము నిర్మాణంలో ఉన్నది. సాయి గణేష్‌నగర్‌లో మెయిన్‌రోడ్, కరుణగిరి, ఖమ్మం. మూడు అంతస్తులు కలిపి 75 లక్షలు. సెల్: 9182091132

ఖమ్మం వరంగల్ X రోడ్, సాయి ప్రభావత్‌నగర్‌లో రోడ్డుకు అతిసమీపంలో E/F-150, E/F1-95, W/F-133, W/F166, W/F-200 గం॥లు గల కట్టబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 9492440300

పెద్దతండ గ్రామ పంచాయితీ పరిధిలో సూర్యనగర్ వెంచర్‌లో 226 చ॥గజములలో ఇల్లు కలదు. వివరములకు సంప్రదించగలరు. తూర్పు మరియు పడమర 9848242507

ఖమ్మం చెరువుబజార్, Opp. హనుమాన్ టెంపుల్ రోడ్‌లో 274 Sft కలిగిన ఇల్లు అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, సంప్ర: 9908168579

ఖమ్మం పాకబండబజార్, బోనకల్ x దగ్గర్లో H.No.5-3-243/1 గల రెండు పోర్షన్స్ 135 గజాల గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. సెల్ 9000066109

LAND FOR SALE

ఖమ్మం పందిళ్ళపల్లి దగ్గర నావారంలో 18 ఎకరాలు (ఒక ఎకరం ధర 13 లక్షలు) మరియు లక్ష్మీపురం దగ్గర 17 ఎకరాలు (ఒక ఎకరం ధర 18 లక్షలు) వ్యవసాయ భూమి అమ్మబడును. Cont: 8465871306

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

భువనగిరి డాల్ఫిన్ హోటల్ దగ్గరగా హైవే ఆనుకొని క్లియర్ టైటిల్‌తో అప్రూవ్డ్ లే అవుట్ నందు 2000 చ॥గ॥ ప్లాట్ నిర్మాణానికి రెడీగా కలదు. రెండు 1000 చ॥గ॥ కూడా యివ్వబడును. ✆ 9346853399/ 9347744702

హైద్రాబాద్‌లో కోహెడ, తొర్రూర్, సాగర్ పంపు, బాటసింగారం, మజీద్‌పూర్, గుంతపల్లి, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

ఖమ్మం వరంగల్ క్రాస్‌రోడ్, వరంగల్ పోయే రోడ్డు నందు ట్రాక్టర్ షోరూం ప్రక్కన మెయిన్ రోడ్డుకు పడమర ఫేస్ / దక్షిణం ఫేస్ కలిగినది 440 గజాలు స్థలం అమ్మబడును. 9985373299



ఖమ్మం అజీజ్ గల్లీలోని లతా కాంప్లెక్స్ 2nd ఫ్లోర్ నందు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీ పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. Cell: 9848437929, 8897466807

ఖమ్మం కోర్టు OPP: H.No:15-9-30, 3 అంతస్థులు ఫ్లోర్‌కి 800 SFT ఆఫీసులకు, చిట్‌ఫండ్స్, ఏవైనా వ్యాపారాలు నిర్వహించుటకు అద్దెకు ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. 9948966844

ఖమ్మం బస్టాండ్‌కు, రైల్వేస్టేషన్‌కు దగ్గరలో అజీజ్ గల్లీ నందు 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు అన్ని వసతులు కల్గినది అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9848676737, 8019192480

ఖమ్మం, బైపాస్‌రోడ్, R.R. స్కూల్ ప్రక్కన విజయచంద్ర రెసిడెన్సీలో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం: 405, అన్ని సౌకర్యాలతో అద్దెకు ఇవ్వబడును. Cell: 9948618504, 9553408978

ఖమ్మం గట్టయ్యసెంటర్ దగ్గర, 2BHK గ్రౌండ్‌ఫ్లోర్ పార్కింగ్‌తో ఉన్న ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అద్దె రూ. 12000/- సంప్ర॥ 9490759769

Tolet 2 బెడ్రూమ్, హాల్, కిచెన్ విత్ కప్‌బోర్డ్స్, Flat No. 204, Central టవర్స్, Behind బాబురావు పెట్రోల్ బంక్, నియర్ to బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్. Suitable for Office and రెసిడెన్స్. ✆ 9100091709

COMMERCIAL

TOLET COMMERCIAL
ఖమ్మం వైరా రోడ్డు జాబిశెట్టి హాస్పిటల్ బిల్డింగ్ నందు 2వ అంతస్తులో 1450 SFTతో ఆఫీసులకు ఫ్లోరింగ్, సీలింగ్, వాల్‌కేర్, లిఫ్ట్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు.
సంప్ర: 9848070944

WANTED

ప్రభుత్వ అధికారికి ఖమ్మంలో మూడు బెడ్‌రూమ్స్ కలిగి కారు, పార్కింగ్‌తో కలెక్టర్ ఆఫీసు చుట్టు ప్రక్కల ఇల్లు అద్దెకు/ కొనుటకు కావలెను. 9490959122



ప్రముఖ హోటల్ ఖమ్మం నందు మంచి రన్నింగ్‌లో వున్న సోఫాలు, ఛైర్స్ అమ్మకానికి కలవు. సంప్ర॥ 9642097979

ఖమ్మం మంచి కండీషన్‌లో ఉన్న పేపర్ ప్లేట్స్ మేకింగ్ డబుల్ డైమిషన్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9492111241, 8341932333



Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

గుమాస్తా కావలెను. ఖమ్మం ప్రకాశ్‌నగర్‌లో కోల్డ్ స్టోరేజి నందు పనిచేయుటకు గుమాస్తా (పురుషుడు) కావలెను. Cell: 7013086586, 9949796344

ప్రముఖ చిట్‌ఫండ్ కంపెనీ నందు పనిచేయుటకు డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ బాయ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: 7674990087, 9948084483

Helpers with SSC/ Inter/ ITI/ Diploma. Contact: Sri Chakradhar Engg Pvt. Ltd. Beside APSEB Sub-Station, Prakash Nagar, Khammam. Cell: 9542970088

రక్షిత హోంకేర్ (హైద్రాబాద్)లో వృద్ధులకు పని చేయుటకు అటెండర్లు నర్సులు 18-45 సం॥ స్త్రీ, పురుషులు కావలెను. జీతం+వసతి ✆ 9963376879/ 8885529299

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం + భోజనం + వసతి. ✆ 95420 47788, 96032 03355.

ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ యందు పనిచేయుటకు మార్కెటర్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Fresher / Experieanced) కావలెయును. Contact: 9390807611, 9390907611.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Wanted Teachers to Teach 6th to 9th Class Hindi, Musthafa Nagar, Khammam. Cell: 9912030199, 9247078916

FA Capital Gic నందు పనిచేయుటకు పార్ట్‌టైమ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన కమీషన్ ఇవ్వబడును. ✆ 99080 98305.

కెనడా, సింగపూర్ దేశాలలో ఉద్యోగాలు చేయుటకు BE, Diploma, PG, UG పూర్తిచేసిన అభ్యర్థులు మరియు హాస్పిటాలటీ, హోటల్ మేనేజ్‌మెంట్ జాబ్స్ కొరకు ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను jobssreesai@gmail.comకు పంపగలరు. Cont: Sree Sai Vinayaka Consultency. website: www.sreesaivinayaka.com, Cell: 9703553148, ఖమ్మం.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సెు॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

పాస్‌పోర్టు కల్గిన ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, హెల్పర్స్, HV A/C టెక్నీషియన్స్, డీజిల్ మెకానిక్స్ కావలెను. Age: 21 to 40. ఉచిత వసతి, జీతం: 15K to 40K. ✆ 83092 81484

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9553009758/ 9652236957

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 8639000084/ 7993704937/ TS: 8142322214/ 53.

మణుగూరులోని సాయితేజ ఆటోమొబైల్స్ బజాజ్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్- 2, మెకానిక్స్- 2, హెల్పర్స్- 2 కావలెను. సంప్ర: 9440509779, 9010315647

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

కొత్తగూడెం భద్రాద్రి జిల్లా యందు మండలాల వారీగా ANN NEWS నందు రిపోర్టర్స్ కావలెను. సంప్ర: 9866500978, 9652464602

ఖమ్మం రోటరీనగర్ మెడ్‌ప్లస్ ఫార్మసీ నందు పనిచేయుటకు ఫార్మసీ అభ్యర్థులు (M) అర్జెంటుగా కావలెను. Cont: 9441163323, 9666650449

ఖమ్మం గాంధీచౌక్ దగ్గర జిరాక్స్‌షాపు నందు జిరాక్స్ చేయుటకు అనుభవం ఉన్న యువకులు కావలెను. సం॥ సెల్: 7013755454

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

Wanted. 1) Technical Assistant (Male or Female) Min. Qualification B.Tech, ITI, Polytechnic (2 Months Training Period), Salary From Rs. 5000-8000/-, Posts: 2 No.s, 2) Manager (Female) Min.Qualification: Any Degree, Languages: English/ Hindi/ Telugu with Computer knowledge and speed Typing, Salary from 7000-10000 (Preferred for experienced candidates), Office Timings: 9.30 AM - 7.30 PM. Walk in Interview: Tele Computer Solutions, #11-3-194, Beside Baburao Petrol Bunk, Balaji Nagar, Khammam. Ph: 08742-221416, From 10.00-13.00 Hrs.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

Wanted Experienced/ Freshers Marketing Executives & Officers For SML Isuzu Authorished Dealer @ Hyderabad, Khammam & Nalgonda ✆ 9553513799

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300 మంది యువతి/యువకులు వెంటనే కావలెను. జీతం: 15-25 వేలు (ఇది కన్సల్‌టెన్సి కాదు), ఖమ్మం. సెల్ 9849990541

కిసాన్ ప్రాజెక్ట్ Pvt.Ltd చల్లపల్లి కాంప్లెక్స్ నందు ఆఫీస్ స్టాఫ్ కావలెను. అర్హత: డిగ్రీ, కంప్యూటర్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఖమ్మం, Cell: 9948927467

ఖమ్మం సురేష్ టైల్స్ షాపు నందు వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. Qly: 10th Class, Interview: D:28/08/2017, 10 AM to 11 AM. Cell: 9390847973

ఖమ్మంలోగల ఇంటి నందు వంటపని & ఇంటిపని రెండు చేయుటకు స్త్రీలు కావలెను & సెక్యూరిటీ గార్డ్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. Cont: 9676901672

ఖమ్మం బాబురావు పెట్రోల్ బంక్ వెనుక వైరారోడ్ గ్రౌండ్‌ఫ్లోర్ ఒక షట్టర్, IInd ఫ్లోర్ 550 Sft. ఏదైనా ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph: 9912517447

Wanted Data Entry Operator. Only 1-2 years experienced. Age: below 25 years. KMM Locals Should apply. Qly: Degree/ ITI. Inter (voc) with Computer knowledge. Cont: 9704111931

ఖమ్మం గాంధీచౌక్ ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూమ్+ భోజన వసతి. సంప్ర: 7680990936

ఖమ్మంలో గల మా హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న కాంపౌండర్స్, సిస్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, రిసెప్షనిస్టు కావలెను. సంప్ర: 9704363023

Prajay Inviting Experienced Marketing Persons for Venture at Shamirpet Salary + Incentives. Contact: 9182135265

Staff Required Waiters (Boys & Girls), Captains (Degree), House Keeping Boys, Girls, Security Gruards, Receptionists, Maintainance (I.T.I & 5 years Exp.) Cont: 9490100009, 8500854710

భద్రాచలం ఆడిటర్ ఆఫీస్‌నందు పనిచేయుటకు కంప్యూటర్‌లో నైపుణ్యం ఉన్న అసిస్టెంట్స్ కావలెను (స్త్రీలకు మాత్రమే) B.Com చేసిన వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9441978901, 08743-232712

Maths, Physics Full Time Teachers and Tutors need Batchlor Acamadation available. BCM, MNGR, KTDM. Contact: 7095007111, 7095002444

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

సాయిబాబా ఆలయంలో చోరీ

దానవాయిగూడెం(ఖమ్మం అర్బన్), న్యూస్‌టుడే: నగరంలోని 49వ డివిజన్ దానవాయిగూడెం షిరిడీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. సుమారు రూ.40వేల విలువైన వస్తువులు చోరీకి గురైనట్లు ఆలయ ఛైర్మన్ అక్కిరాజు మాధవరావు తెలిపారు. ద్వారం తాళాలు పగులగొట్టి లోపలకు ప్రవేశించిన దుండగులు హుండీలోని నగదును అపహరించారు. అలాగే ఆలయంలోని సీత, రామ, లక్ష్మణ, హనుమంతుల చిన్న విగ్రహాలు, మైక్ యాంప్లిఫయర్ సామాగ్రి తదితర వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై ఖానాపురంహవేలి పోలీసు స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసినట్లు మాధవరావు వివరించారు.


ఆలయంలో పగులగొట్టిన హుండీ

గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలపై దాడులు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న కేంద్రాలపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్సు విభాగం ఇన్‌ఛార్జి ఏసీపీ ఇస్మాయిల్ తెలిపారు. శనివారం సీసీఎస్ పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఖమ్మం టాస్క్‌ఫోర్సు విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఆంజనేయులు, సదానిరంజన్ రెండు బృందాలుగా విడిపోయి నగరంలో తనిఖీలు నిర్వహించారు. కమాన్‌బజార్, హవేలీ ప్రాంతాల్లో దుకాణ సముదాయాల్లో అక్రమంగా గ్యాస్‌ను కొందరు రీఫిల్లింగ్ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. దాడుల్లో 30 పెద్దసిలిండర్లు, 43 చిన్న సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని ప్రకటించారు. ప్రమాదభరితమైన పరిస్థితుల్లో నేరస్తులు రీఫిల్లింగ్ చేస్తూ అక్రమంగా వినియోగదారులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. రూ.560 విలువైన పద్నాలుగు కేజీల సిలిండర్ నుంచి చిన్న సిలిండర్లకు రీఫిల్లింగ్ చేస్తూ రూ.1310 ఆర్జిస్తున్నారని వివరించారు. నిందితులను పట్టుకుని పౌరసరఫరాల శాఖకు అప్పగిస్తున్నామని వెల్లడించారు. కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని స్పష్టం చేశారు.


సిలిండర్‌లలోకి గ్యాస్ నింపి అమ్ముతున్న నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

ఏటీఎం బ్లాక్ అయిందంటూ.. ఖాతా నుంచి నగదు మాయం!

సత్తుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సత్తుపల్లి ఠాణాలో సైబర్ నేరం కింద శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా కృష్ణారావుపాలెంకు చెందిన మస్తాన్, మైబూబి దంపతులకు సత్తుపల్లిలోని ఓ బ్యాంక్‌లో వీరి పేరిట సంయుక్త ఖాతా ఉంది. మైబూబీ పుట్టినిల్లు సత్తుపల్లి మండల పరిధిలోని కొమ్మేపల్లి కాగా ఇటీవల భూనిర్వాసితుల్లో భాగంగా మైబూబీకి పరిహారం అందింది. వచ్చిన పరిహారాన్ని బ్యాంకులో దాచుకున్నారు. ఈ క్రమంలో శనివారం జార్ఖండ్‌కు చెందిన ఓ గుర్తుతెలియని వ్యక్తి మైబూబీ చరవాణికి ఫోన్ చేసి మేం బ్యాంకు అధికారులమని, మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయ్యిందని వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని నమ్మబలికి ఏటీఎం కార్డు వివరాలు తెలుసుకున్నాడు. దఫాలవారీగా నగదును డ్రా చేస్తుండటంతో బాధితురాలి భర్త మస్తాన్ చరవాణికి సంక్షిప్త సందేశం వచ్చింది. దీంతో బ్యాంకుకు వెళ్లి బ్యాంకు ఖాతాను పరిశీలించగా, నగదును ఆన్‌లైన్‌లో కాజేసినట్లు నిర్ధారించుకుని సత్తుపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిరేకల్ కేంద్రంగా బొగ్గు కల్తీ

సింగరేణి నుంచి సిమెంట్ పరిశ్రమకు చేరే లోపే దందా
డంపు, ఆరు లారీలు స్వాధీనం

నకిరేకల్, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా నకిరేకల్ మండల కేంద్రంగా సాగుతున్న బొగ్గు కల్తీ దందా గుట్టురట్టయింది. సిమెంట్ పరిశ్రమకు తరలించే బొగ్గును మార్గమధ్యంలోనే నాసిరకం బొగ్గుతో కల్తీ చేసి అసలు బొగ్గును ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. నకిరేకల్-శాలిగౌరారం రహదారిపై నకిరేకల్ శివారులో అక్రమ బొగ్గు డంపును, ఆరు లారీలను, ఒక పొక్లెయిన్‌ను నకిరేకల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డంపు కాపలాదారును అదుపులోకి తీసుకున్నారు. నకిరేకల్ ఎస్సై కె.నర్సింహరావు తెలిపిన వివరాలు ఇలా.. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవానీపురంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ తమ పరిశ్రమకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరులోని సింగరేణి కోల్ కాలరీస్ నుంచి బొగ్గు కొనుగోలు చేస్తోంది. మణుగూరు నుంచి పాలకీడుకు లారీల్లో రవాణాచేసే ఈ బొగ్గును నకిరేకల్‌లో కల్తీ చేస్తున్నట్లు గుర్తించారు. మణుగూరు నుంచి నాణ్యమైన సింగరేణి బొగ్గును పాలకీడులోని దక్కన్ సంస్థకు తరలించే లారీలు మార్గమధ్యంలో నకిరేకల్ శివారులోని అక్రమ డంపునకు చేరుకుంటున్నాయి. ఇక్కడ నాణ్యమైన బొగ్గులో నాసిరకం బొగ్గు చూరను కల్తీచేసి సిమెంట్ సంస్థకు తరలిస్తున్నట్లు దక్కన్ సిమెంట్స్ సంస్థ నాణ్యతావిభాగం మేనేజర్ కె.వి.సి.నర్సింహరావు దీనిపై ఫిర్యాదు చేయడంతో శుక్రవారం రాత్రి బొగ్గు కల్తీ డంపును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వివరించారు. డంపువద్ద ఉన్న ఆరు లారీలను, పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నామని, లారీల డ్రైవర్లపై కేసులు నమోదు చేసి సీఐ కె.సుబ్బరామిరెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.


నకిరేకల్ శివారులో అక్రమ బొగ్గు డంపు

బొగ్గు కల్తీ ఇలా..

జాతీయ రహదారిపై ఉన్న నకిరేకల్‌లో బొగ్గును కల్తీ చేసేందుకు అక్రమార్కులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకున్నారు. రవాణాకు మంచి వెసులుబాటు ఉండటంతో నకిరేకల్-శాలిగౌరారం రహదారి వెంట వ్యవసాయ భూముల మధ్యన ఈ డంపును ఏర్పాటు చేశారు. దీనిని స్థానికంగా ఉండే కట్టె బొగ్గు బట్టీగా నమ్మించారు. డంపులో బొగ్గును గ్రేడింగ్ చేసేందుకు రెండు పెద్ద జల్లెడలు అమర్చారు. మణుగూరు నుంచి నాణ్యమైన సింగరేణి స్టీమ్ బొగ్గుతో దక్కన్ సిమెంట్‌కు బయలుదేరే లారీలు నేరుగా పాలకీడుకు కాకుండా నకిరేకల్‌లోని ఈ డంపు వద్దకు చేరుకుంటున్నట్లు గుర్తించారు. ఆయా లారీల్లోని నాణ్యమైన స్టీమ్ బొగ్గును తీసి డంపులో సిద్ధంగా ఉన్న నాసిరకం డోలాబొగ్గు చూరతో కల్తీచేసి పొక్లెయిన్ సాయంతో లారీల్లోకి ఎత్తి దక్కన్ సిమెంట్‌కు తరలిస్తున్నారు. సిమెంట్ కంపెనీ ఫిర్యాదుపై ఆరా తీయడంతో ఈ కల్తీ బాగోతం వెలుగుచూసింది.

స్పాంజ్ ఐరన్ సంస్థల నుంచి నాసిరకం బొగ్గు..

స్పాంజ్ ఐరన్ సంస్థల్లో వాడి పడేసిన డోలా బొగ్గు చూరను తక్కువ ధరకు సేకరించి నకిరేకల్ వద్ద డంపులో నిల్వ చేస్తున్నారు. 20 టన్నుల నుంచి 21 టన్నులుండే నాణ్యమైన సింగరేణి స్టీమ్‌బొగ్గు లారీలోడుకు రూ.95వేల వరకు విలువ ఉంటుంది. దీనిలో రూ.10 వేల నుంచి రూ.15వేలకు లోడు చొప్పున దొరికే డోలాబొగ్గు చూరను కల్తీచేస్తున్నారు. లారీల నుంచి తీసిన నాణ్యమైన బొగ్గును ముఠా ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తోంది.

ముగ్గురు వ్యక్తులు కీలకం

నకిరేకల్ వద్ద బొగ్గు కల్తీ దందా నిర్వహిస్తున్న ముఠాలో హైదరాబాద్‌కు చెందిన రఘురాం, గణేష్, యాదయ్యలు కీలకమని ప్రాథమికంగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. ఈ దందాతో స్థానికులకు ఎవరికైనా సంబంధం ఉందా, అంతా బయటివారే దీనికి నిర్వహిస్తున్నారా అనే అంశాలపై దర్యాప్తు జరుపుతున్నామని వివరించారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలు, పొక్లెయిన్


చూరతో కల్తీచేసి లారీలోకి ఎత్తిన స్టీమ్ బొగ్గు

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా ప్రమాదంలో గాయపడిన అతని తల్లి పరిస్థితీ విషమంగా ఉంది. పశ్చిమ గోదావరి జిల్లా కుక్కునూరు మండలం (పాత బూర్గంపాడు మండలం) సీతారామనగరానికి చెందిన బద్దేపాటి సుజాత ఆమె కుమారుడు సత్యవర్ధన్(18) ద్విచక్ర వాహనంపై టి.నర్సాపురంలోని కుమార్తె వద్దకు బయలుదేరారు. అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక నందిపాడు సమీపంలోకి రాగానే వారి వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. సత్యవర్ధన్ తలకు బలమైన గాయమవడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తల్లి సుజాత పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యవర్ధన్ భౌతిక కాయానికి పంచనామా నిర్వహించేందుకు అశ్వారావుపేటకు తరలించారు. ఎస్సై సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దాడిలో గాయపడిన యువకుని మృతి


ఉపేందర్(దాచిన చిత్రం)


రఘునాథపాలెం, న్యూస్‌టుడే: సోదరి భర్త చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన రఘునాథపాలెం మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో అడ్డువెళ్లిన మృతుని తండ్రికి సైతం గాయాలయ్యాయి. రఘునాథపాలెం ఎస్సై గోపి కథనం.. గ్రామానికి చెందిన ఈలప్రోలు గౌరయ్య, రమణల కుమార్తె లక్ష్మి 2004లో రంజాన్‌వలీని మతాంతర ప్రేమవివాహం చేసుకుంది. అదే గ్రామంలోని మోడల్ కాలనీలో వారు నివసిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ క్రమంలో పలుమార్లు రంజాన్‌వలీ తన కుటుంబాన్ని వదిలేసి వెళ్లేవాడు. ఇటీవల తలాక్ నోటీసు పంపాడు. ఈ నెల 24వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో మాట్లాడేది ఉందని తమ ఇంటి వద్దకు రమ్మని పిలవడంతో గౌరయ్య, రమణ, ఆయన కుమారులు ఉపేందర్, రామకృష్ణలు కుమార్తె ఇంటికి వెళ్లారు. వెళ్లిన వెంటనే రంజాన్‌వలీ మంచం కోడుతో ఉపేందర్ తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అడ్డుగా వెళ్లిన గురవయ్యపైనా దాడి చేయడంతో చేయి విరిగింది. అలాగే రమణ, రామకృష్ణలను సైతం రంజాన్‌వలీ, అతని తమ్ముడు హిమామ్‌వలీ, తమ్ముని భార్య మీరాబీ, చెల్లెళ్లు సుభాన్‌బీ, సైదాబీ, బావలు సిద్ధికి, రంజాన్‌వలీ, మేనత్త కొడుకు వలీ కలిసి కొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడిన ఉపేందర్, గురవయ్యలను ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఉపేందర్(28) శనివారం మృతి చెందాడు. మృతుని తల్లి రమణ ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై వివరించారు. కారు డ్రైవరుగా పనిచేసే ఉపేందర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గణనాయకా.. ఘన వేడుక

పార్వతీ తనయుడొచ్చాడు.. పండగ తెచ్చాడు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం బొజ్జ గణపయ్య విగ్రహాలను భక్తి శ్రద్ధలతో మండపాల్లో ప్రతిష్ఠించారు. పట్టణం.. పల్లె తేడా లేదు. ఎక్కడ చూసినా నవరాత్రుల సంబరాలే. శుక్రవారం తెల్లవారుజామున పత్రి, పూజా సామగ్రి కొనుగోళ్ల సందడి.. మధ్యాహ్నం కల్లా విగ్రహాల ప్రతిష్ఠాపన జరగగా, శనివారం రెండో రోజూ ప్రత్యేక పూజలు కొనసాగాయి. గతేడాదికంటే ఈ సారి అధికంగా మట్టి విగ్రహాలను నెలకొల్పడం శేషం.

– న్యూస్‌టుడే యంత్రాంగం


మధిర రైల్వేగేటు వద్ద కొలువుదీరిన భారీ గణపయ్య..


తిరుమలాయపాలెం: మేడిదపల్లిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి విగ్రహం


ఖమ్మం: బోనకల్ రోడ్‌లో పూజలందుకున్న పార్వతీ తనయుడు


ఖమ్మం: బ్యాంకుకాలనీలో పూజలు చేస్తున్న శాసనమండలి సభ్యుడు బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు


ఖమ్మం: దానవాయిగూడెంలో పుట్ట, శివలింగం ఆకృతిలో తీర్చి దిద్దిన వేదిక వద్ద పూజలు జరుపుతున్న చిన్నారులు


ఖమ్మం: ఖానాపురంలో వినాయకుడిని పూజిస్తున్న చిన్నారులు


ఖమ్మం: 11 కిలోల లడ్డూను స్వామివారికి సమర్పిస్తున్న భక్తుడు


కొత్తగూడెంలో భక్తులను ఆకట్టుకుంటున్న త్రిముఖ గణనాథుడు


భద్రాచలంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి

వైరాకు చెందిన బీఫార్మసీ విద్యార్థిని కొల్లా శరణ్య పూసలతో తయారుచేసిన గణనాథుడు




మణుగూరు సాంస్కృతికం: పురపాలకంలో మట్టి గణపయ్య


ఖమ్మం: వివేకభారతి పాఠశాలలో విస్తర్లతో తయారు చేసిన వినాయకుడు


ఖమ్మం: మామిళ్లగూడెంలో నిర్వహించిన పూజల్లో స్తంభాద్రి ఉత్సవ సమితి సభ్యులు


ఖమ్మం: గణనాథుని పూజలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ దంపతులు


ఖమ్మం అర్బన్: అల్లీపురం రోడ్‌లో అందంగా తీర్చిదిద్దిన మండపం


కొత్తగూడెం లేపాక్షిరోడ్‌లో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి విగ్రహం


ఖమ్మం: ట్రంకురోడ్డులో ఏర్పాటుచేసిన మండపం వద్ద మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.కృష్ణ తదితరుల పూజలు


తిరుమలాయపాలెం: పూజలు చేస్తున్న భక్తులు


అశ్వారావుపేట: గణేశ్ నవరాత్రులను ప్రారంభిస్తున్న తాటి వెంకటేశ్వర్లు


రుద్రంపూర్‌లో జడ్పీ అధ్యక్షురాలు కవిత పూజలు


మారుమూల పెదమిడిసిలేరులో గిరిజన యువత ఏర్పాటు చేసిన మట్టి గణనాథుడు


ఖమ్మం: గాంధీగంజ్‌లో రథసారథిగా..


ఖమ్మం: బురహాన్‌పురంలో కొలువుదీరిన మహా గణపతి

ఆదాయ వనరుల పెంపుపై దృష్టి

లైసెన్స్ ఫీజులు పెంచేందుకు పాలకవర్గ నిర్ణయం

270 రకాల వ్యాపారాలు గుర్తింపు

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరపాలకంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన ఆదాయ వనరులను పెంపొందించే అంశాలపై పాలకవర్గం దృష్టిసారించింది. నగపాలకానికి సాధారణ ఆదాయాన్ని నేరుగా అందించే లైసెన్స్ ఫీజులను పెంచాలని పాలకవర్గం నిర్ణయించిన నేపథ్యంలో ఆవైపుగా అవసరమైన ప్రతిపాదిత అంచనాలను అధికారులు సిద్ధం చేశారు. అయితే సెలూన్‌లకు మాత్రం ఈ పెంపునుంచి మినహాయింపు ఇచ్చారు. ఇప్పటికే ట్రేడ్‌లైసెన్స్‌లను మంజూరు చేసే విధానాన్ని ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా చేపట్టడంతో ఆ వైపుగా పాలకవర్గం చర్యలకు ఉపక్రమించింది.



ఖమ్మం నగరపాలకసంస్థ కార్యాలయం

ఆన్‌లైన్‌లో నమోదు : నగరంలో వివిధ రకాల వ్యాపారసంస్థల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సుమారు 4300 వ్యాపార సంస్థలు వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. వీరంతా ఆయా వ్యాపారాలు నిర్వహించుకునేందుకు సంబంధిత ప్రభుత్వం విభాగంతోపాటు, నగరపాలకసంస్థ నుంచి డీవోటీ లైసెన్స్‌ను పొందాల్సి ఉంటుంది. ఈ ఫీజులు సుదీర్ఘకాలంగా పెంచకుండా ఉండడంతోపాటు, అనేక మంది ఎటువంటి లైసెన్సులు పొందకుండానే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో నగరపాలక సంస్థ లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటిని గుర్తించిన ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ట్రేడ్‌లైసెన్స్‌లు పొందేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసింది. దానికనుగుణంగా గత ఏడాది నగరపాలకసంస్థ పరిధిలో ఉన్న అన్ని రకాల వ్యాపారాల వివరాలను, యజమానుల వివరాలను, వారి చరవాణి నెంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ప్రస్తుతం ప్రతిపాదిత లైసెన్స్ ఫీజులను నగరపాలకసంస్థ పాలకవర్గం ఆమోదించగానే సంబంధిత వ్యాపారులకు నోటీసులు జారీచేయాలని నిర్ణయించారు.

రూ.50లక్షల ఆదాయంపైనే దృష్టి : 2017-18 ఆర్థికసంవత్సరానికి గాను డీవోటీ ట్రేడ్‌లైసెన్స్‌ల ద్వారా రూ. 50లక్షల ఆదాయం రావాలని అంచనా వేశారు. దానికనుగుణంగా ప్రస్తుతం నగపాలకంలో ఉన్న వివిధరకాల దుకాణాల వివరాలు సేకరించిన నగరపాలక అధికారులు మొత్తం 270 రకాల వ్యాపారాలను గుర్తించారు. వాటిని వారు చేస్తున్న వ్యాపారాల కనుగుణంగా విభజించి రూ. 400 నుంచి రూ. 15 వేల వరకు ఖరారు చేస్తూ తీర్మానాలను సిద్ధంచేశారు. హోటళ్ల స్థాయికనుగుణంగా రూ. 1000 నుంచి రూ. 3వేలు, గ్యాస్ కంపెనీలకు రూ. 4వేలు, మిల్లులు, ఇస్క్రీమ్‌ల తయారీ, వెల్డింగ్‌పనులు, ప్రింటింగ్‌ప్రెస్‌లకు రూ. 500 నుంచి రూ. 1500, లాడ్జీలు కేటగిరిలా ఆధారంగా రూ. 2000 నుంచి రూ. 5వేలు, ఆటోమొబైల్ దుకాణాలకు రూ. 1000 నుంచి రూ. 2000 వరకు, వస్త్రదుకాణాలకు రూ. 700 నుంచి 15000 వరకు, చెప్పుల దుకాణాలకు రూ. 1000 నుంచి రూ. 3వేల వరకు, బంగారు వెండి వస్తువుల తయారీ, మరమ్మతులకు రూ. 1000 నుంచి రూ. 10000 వరకు, లిక్కర్ దుకాణాలకు రూ. 10000, వడ్డీవ్యాపారాలకు, చిట్‌ఫండ్ సంస్థలకు రూ. 5000, స్టూడియోలకు రూ. 700 నుంచి రూ. 2వేలు, పాన్ దుకాణాలకు రూ. 400, ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలు, మరమ్మతుల దుకాణాలకు రూ. 500 నుంచి రూ. 5వేల వరకు, కళ్ల అద్దాల దుకాణాలకు రూ. 700, ద్విచక్రవాహన అమ్మక దుకాణాలకు రూ. 5000, బార్ అండ్ రెస్టారెంట్లకు ఎక్సైజ్ లైసెన్స్ ఫీజుపై ఒకశాతం, కూరగాయల వ్యాపారాలు రూ. 500 నుంచి రూ. 2వేలు, ప్రైవేటు బ్యాంకులకు రూ. 5000 నుంచి రూ. 6వేలు, బ్యూటీపార్లర్‌లకు రూ. 700, టైలరింగ్ దుకాణాలకు రూ. 500(మూడు మిషన్‌లు ఉంటే),అదనపు మిషన్‌కు రూ. 100, కిరాణం దుకాణాలకు రూ. 500 నుంచి రూ. 2000 వరకు, ఫ్లెక్సీల దుకాణాలకు రూ. 1000, మందుల దుకాణాలకు రూ. 2000 నుంచి రూ. 3వేలు, సూపర్‌మార్కెట్లకు రూ. 5వేలు, స్వీట్, బేకరిలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు రూ. 600 నుంచి రూ. 1000, ఇనుపసామాన్ల దుకాణాలకు రూ. 1500, ఫర్నిచర్ దుకాణాలకు రూ. 500 నుంచి రూ. 3వేల వరకు, క్రీ పాయింట్లకు రూ. 500, ఆసుపత్రులకు రూ. 4000 నుంచి రూ. 6వేలు, రవాణా ఏజెన్సీలకు రూ. 1000 నుంచి రూ. 5వేలు, పురుగుమందుల దుకాణాలకు రూ. 750 నుంచి రూ. 3వేలు, ఫంక్షన్‌హాల్స్ రూ. 3వేలనుంచి రూ. 10వేలు, ప్రైవేటు పాఠశాలలకు రూ. 2వేల నుంచి రూ. 10వేలు, కళాశాలలకు రూ. 2000 నుంచి రూ. 10వేలు, ప్రైవేటు వసతిగృహాలకు రూ. 1000 నుంచి రూ. 2వేలు, సర్జికల్‌ల్యాబ్స్, దుకాణాలకు రూ. 1000నుంచి రూ. 5వేలు, ఇంటర్నెట్, జిరాక్స్, టైప్ ఇనిస్టిట్యూట్‌లకు రూ. 500 నుంచి రూ. 700వరకు, సినిమా థియేటర్లు రూ. 10వేలు, వాహన మెకానిక్ దుకాణాలకు రూ. 400, కంప్యూటర్ శిక్షణా కేంద్రాలకు రూ. 1500, కోత మిల్లులు రూ. 1500, కోళ్లఫారాలకు రూ. 600 నుంచి రూ. 1500, మినరల్ వాటర్ ప్లాంట్లకు రూ. 1500 నుంచి రూ. 3వేలకు, టింబర్‌మర్చంట్స్ రూ. 5వేలు, స్థిరాస్తి వ్యాపారులు రూ. 5వేలు, కోల్డ్‌స్టోరేజీలు రూ. 5000, ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లు రూ. 600, చరవాణి దుకాణాలు రూ. 1000 నుంచి రూ. 3వేలు, మాంసం దుకాణాల వారు రూ. 600, ప్రైవేట్ మార్కెట్‌లు రూ. 3వేలుగా నిర్ణయించారు.



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

విద్యారంగ సమస్యలు తీరాలంటే పోరాటాలే శరణ్యం

కారేపల్లి, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు తీరాలంటే పోరాటాలే శరణ్యమని విద్యార్థులకు తెలియజెప్పింది ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని సంఘం జిల్లా అధ్యక్షుడు ఇటికాల రామకృష్ణ అన్నారు. శనివారం సంఘం 82వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూ. కళాశాల ఎదుట విద్యార్థుల ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలో కనీస మౌలిక వసతులు లేకపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీరి సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా నిలిచి పోరాటాలకు సిద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు శ్రావణ్, గోపి, విక్రమ్‌నాయక్, పవన్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టును పరిరక్షించాలి

వైరా, న్యూస్‌టుడే: సాగర్ ఆయకట్టును పరిరక్షించడం, కృష్ణా జలాల కేటాయింపుల సాధనకు ఈనెల 28న నాగార్జునసాగర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు వెల్లడించారు. వైరాలోని బోడేపూడి భవన్లో శనివారం బోడేపూడి వీరభద్రం అధ్యక్షతన నిర్వహించిన పార్టీ రూరల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎగువ రాష్ట్రాల జలదోపిడీ వల్ల సాగర్ ఆయకట్టు ప్రమాదంలో పడుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల పాలకులు ఈ సమస్యపై కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ ప్రమాదాన్ని అడ్డుకోకపోతే రైతులకు పెనునష్టం తప్పదన్నారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, ఎంపీపీ బొంత సమత పాల్గొన్నారు.

మొద్దులగూడెంలో డెంగీ కలవరం

జూలూరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మొద్దులగూడెంలో డెంగీ కేసు నమోదు కావడంతో వైద్య సిబ్బందితో పాటు, ఇతర అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. శనివారం గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. ఎంపీడీవో బి. భారతి, వైద్యాధికారి కె. రమేశ్, సర్పంచి ఈసాల వెంకటేశ్వర్లు గ్రామాన్ని సందర్శించారు. గుంపెన రామస్వామి గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని కొత్తగూడెం ఆసుపత్రికి తరలించగా పరీక్షలు నిర్వహించి డెంగీ సోకినట్లు నిర్ధరించారు. గ్రామంలో కొందరికి జ్వరాలు ఉండటంతో వైద్య సిబ్బంది అక్కడ శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఇదిలా ఉండగా మండలంలో రాజారావుపేట, పాపకొల్లు, బేతాళపాడు, సూరారం తదితర గ్రామాల్లో జ్వరాలు విజృంభించాయి. దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పంచాయతీ పాలక వర్గాల తీరుపై ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారి రమేశ్ మాట్లాడుతూ దోమల నివారణకు పైరిత్రాయిడ్ మందును పిచికారీ చేయించామని, మరో ఏడుగురు నుంచి రక్తనమూనాలు సేకరించి పరీక్షలు పంపినట్లు చెప్పారు. వాటి ఫలితాలు వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపం కనిపిస్తోందని, కాలువల్లో మురికి నీరు నిలవడం వల్ల లార్వా వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

బతుకమ్మ చీరలను అర్హులకు అందించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ ఎస్‌పీ సింగ్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: బతుకమ్మ చీరలను అర్హులైన ప్రతి మహిళకు అందించే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్ చెప్పారు. హైదరాబాద్ నుంచి శనివారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 1.05 కోట్ల చీరలు పంపిణీ చేసేందుకు నిర్ణయించిందన్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్లు కీలక పాత్ర వహించాలన్నారు. చీరలు నిల్వ చేసేందుకు గోదాములు ఎంపిక చేయాలని, గ్రామ స్థాయిలో పంపిణీ కేంద్రాలను ఎంపిక చేయాలన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండి, ఆహార భద్రత రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు చీర అందేలా చూడాలన్నారు. సెప్టెంబర్ 17 తేదీ నాటికి జిల్లా గోదాముల నుంచి ఆయా గ్రామాలకు పంపించి 18, 19 తేదీల్లో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో వార్డుల వారీగా పంపిణీ చేయాలన్నారు. రేషన్ దుకాణాలకు సమీపంలోని ప్రభుత్వ భవనాలను ఎంపిక చేయాలన్నారు. కలెక్టర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం, వైరాలో రెండు గోదాములు ఎంపికచేసి బాధ్యులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన మహిళలు 4,48,797 మంది ఉన్నారని, 21 మండలాలకు సంబంధించి వైరా గోదాంకు 7 మండలాలు, ఖమ్మం గోదాముకు 14 మండలాలు కేటాయించినట్లు వివరించారు. సమావేశంలో జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, శిక్షణ కలెక్టర్ హన్మంత్ కొడింబా, డీఆర్డీఓ మురళీధర్‌రావు, డీఎస్వో సంధ్యారాణి, డీపీఓ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ తుది విడత ప్రవేశాలపై గందరగోళం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల్లో ఇప్పటి వరకు మీసేవ కేంద్రాల్లో బయోమెట్రిక్ అథెంటికేషన్ ఇచ్చి, ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు లభించని విద్యార్థుల కోసం చివరి దశ ప్రవేశాల ప్రక్రియను చేపడుతున్నట్లు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్(దోస్త్) ప్రకటించింది. ఈచివరి దశ ప్రవేశాల ప్రక్రియ ఈనెల 26వతేదీ నుంచి 29వతేదీ వరకు ఉంటుంది. చివరి దశలో దరఖాస్తు చేసుకున్న వారికి ఆగస్టు31న సీట్లు కేటాయిస్తారు. సీటు వచ్చిన విద్యార్థులు సెప్టెంబరు 4వతేదీ లోపు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేసి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత, రెండో విడత, మూడో విడత కౌన్సెలింగ్ ద్వారా ఇప్పటి వరకు 1,85,887మంది విద్యార్థులు కళాశాలల్లో చేరగా, ఇంకా 2,24,390సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో మొత్తం డిగ్రీ సీట్లు 1,25,337కాగా మూడో విడత వరకు భర్తీ అయిన సీట్లు 49,430మాత్రమే. మరో 75,907సీట్లు ఖాళీగానే ఉన్నాయి. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో మొత్తం 11ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 65ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం సీట్లు 36,420కాగా సుమారు 16వేల సీట్లు మాత్రమే భర్తీ అయినట్లు సమాచారం. మరో 20వేల సీట్ల వరకు జిల్లాలో ఖాళీగానే ఉన్నట్లు తెలుస్తోంది.

గందరగోళంగా మారిన ప్రవేశాల ప్రక్రియ: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా మూడో విడత సీట్లను ఈనెల9వ తేదీ వరకు కేటాయించారు. ఆసమయంలో కొన్ని కళాశాలలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70వేల మందికి ప్రవేశాలు కల్పించారు. సీట్ల కేటాయింపు చేసి మ్యాట్రిక్స్‌లో పొరపాటు జరిగిందని గుర్తించిన 'దోస్త్' నిర్వాహకులు ఆరోజు సాయంత్రం చేసిన కేటాయింపులను వెబ్‌సైట్ నుంచి తొలగించారు. ఆసమయంలో విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు విద్యార్థుల చరవాణిలకు సంక్షిప్త సందేశాలు కూడా అందాయి. ఈ లోపే సీట్ల కేటాయింపు జాబితాలను డౌన్‌లోడు చేసుకున్న కళాశాలలు, ఆయా జాబితాల ప్రకారం, సంక్షిప్త సందేశాలు వచ్చిన విద్యార్థులు సంబంధిత కళాశాలల్లోని తరగతులకు కూడా హాజరవుతున్నారు. చాలా మంది విద్యార్థులు ఏకరూప దుస్తులు కూడా కొనుగోలు చేశారు. కొందరు ఫీజు కూడా చెల్లించారు. 8రోజుల తర్వాత అంటే ఈనెల17వతేదీన, అంతకుముందు 9వతేదీన ఇచ్చిన సీట్ల కేటాయింపు రద్దు చేస్తున్నట్లు, మళ్లీ కొత్తగా కేటాయింపులు చేసినట్లు, దాని ప్రకారమే కళాశాలల్లో చేరాలని చెప్పటంతో ప్రవేశాల ప్రక్రియ గందరగోళంగా మారింది. సీట్లను పునఃకేటాయింపు చేయటంతో విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. సీట్ల కేటాయింపులో పొరపాటు జరిగిందని, విద్యార్థులు కళాశాలల్లో చేరవద్దని, యాజమాన్యాలు సైతం చేర్చుకోవద్దని చెప్పకుండా 'దోస్త్' అధికారులు రహస్యంగా ఉంచటంతో సమస్య వివాదాస్పదమైంది.

తప్పిదం వారిదే..: ఇప్పుడు ప్రకటించిన నాలుగో విడత(చివరి విడత కౌన్సెలింగ్)లో కేవలం బయోమెట్రిక్ అథెంటికేషన్ ఇచ్చి, అన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సీటు లభించని వారికి మాత్రమే అవకాశం కల్పించటంతో కొంత మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మూడో విడతలో 'దోస్త్' వారు చేసిన తప్పిదం వల్ల కొందరు తాము చేరాలనుకున్న కళాశాలలో సీటు రాలేదు. ఇప్పటికే సీటు వచ్చిన విద్యార్థులు కూడా మార్పు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. కొంత మంది ఎంసెట్, ఫార్మసీల ప్రవేశాల కోసం వేచి చూడటంతో బయోమెట్రిక్ అథంటికేషన్ ఇవ్వలేదు. తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

నాకు అవకాశం కల్పించండి: చల్ల మౌనిక, బయ్యారం



ఇంటర్మీడియట్‌లో 915మార్కులతో ఉత్తీర్ణురాలైన బయ్యారానికి చెందిన చల్ల మౌనిక కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఒక డిగ్రీ కళాశాలలో మొదటి విడతలో ప్రవేశం లభించింది. ఆమె చేరిన కళాశాలలో పట్టుమని 30ప్రవేశాలు కూడా జరగలేదు. చివరి విడత వరకు చూసినా ఫలితం లేకపోయింది. ఆమె చేరిన కళాశాలలో తరగతులు జరగటం లేవు. దోస్త్ వారు ఇప్పుడిచ్చిన చివరి విడత కౌన్సెలింగ్‌లో కళాశాల మారాలనుకుని ఖమ్మంలోని ఒక డిగ్రీ కళాశాలలో తరగతులకు హాజరవుతోంది. చివరి విడత కౌన్సెలింగ్‌లో ఆమె కళాశాలను మార్చుకునే అవకాశం లేకుండా పోయింది. తనకు మార్చుకునే అవకాశం ఇవ్వాలని కోరుతోంది.

అలాగే ఏ. లావణ్య, కె. మనీష తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లికి చెందిన వారు. వీరు బీఫార్మసీలో చేరటం కోసం దోస్త్‌లో నమోదు చేసుకోలేదు. కొన్ని అనివార్య కారణాల వల్ల బీఫార్మసీకి వెళ్లలేక పోయారు. ఇప్పుడు డిగ్రీలో చేరటానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

బొమ్మ పలుకు

వాహనమెక్కగలను.. ఆకుల్ని మెక్కగలను..



నేలమీద మేత మేయడమే కాదండోయ్.. చెట్టుపైన ఉన్న ఆకులను సైతం తినేస్తానంటోంది ఈ మేక. ఎంచక్కా స్కూటర్‌పై ఎక్కి ఆకులను మెక్కింది. ఖమ్మం కస్బాబజారులో శనివారం కన్పించిన ఈ దృశ్యాన్ని 'ఈనాడు' ఛాయాగ్రాహకం క్లిక్‌మన్పించింది.

–చిత్రం: కె. శ్రీనివాస్

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

కనువిందు చేస్తున్న బొగత సోయగాలు

వాజేడు, న్యూస్‌టుడే: బొగతజలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. ఛత్తీస్‌గఢ్ అడవుల నుంచి వస్తున్న ప్రవాహంతో ఎగిసిపడుతున్న వరదనీటి పరవళ్లు పర్యాటకులకు ఉల్లాసం కలిగిస్తున్నాయి. రాతికట్టపై కూర్చుని వరదనీటిని జల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు. జలపాతానికి వరదనీటి వేగం పెరగడంతో రాతికట్టపైనుంచి ప్రవాహం ఉరకలెత్తుతోంది. ఎత్తైన ప్రదేశంనుంచి పడుతున్న నీటి తుంపర్లు పర్యాటకులను ఆనందసాగరంలో ముంచెత్తుతున్నాయి. వరదనీటిలో కుటుంబసభ్యులు, స్నేహితుల కోలాహలాన్ని కెమెరాలు, చరవాణిల్లో చిత్రీకరించేందుకు ఉత్సాహం కనబర్చారు. హైదరాబాదు, వరంగల్ పట్టణాలకు చెందిన పర్యాటకులు శనివారం అధికసంఖ్యలో తరలివచ్చారు.



ఎగిసిపడుతున్న జలపాతం



కుటుంబ సభ్యుల కేరింతలను చిత్రీకరిస్తున్న మహిళ



పర్యాటకుల కోలాహలం



కుటుంబ సభ్యులతో సెల్ఫీ దిగుతున్న ఎమ్మెల్యే రాజయ్య

జలపాతాన్ని సందర్శించిన మాజీమంత్రి రాజయ్య

జనగామ శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, వైద్యశాఖమంత్రి తాటికొండరాజయ్య బొగతజలపాతాన్ని శుక్రవారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి జలపాతాన్ని తిలకించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ రానున్న రోజుల్లో పర్యాటకంగా ప్రముఖ ప్రదేశంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలున్నాయని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపారు. మండలంలోని జనాభా, వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు.

నత్తనడకన.. ఇష్టారాజ్యంగా..

- జిల్లాలో 66 పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు
- గుత్తేదారు, అధికారుల నిర్లక్ష్యంతో పనులు నత్తనడక

చింతకాని, న్యూస్‌టుడే

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు. స్వాతంత్య్రం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా.. అలాంటి పల్లెల్లో అధికార కార్యకలాపాల నిర్వాహణ, అభివృద్ధి సమీక్షలు నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ కార్యాయాలు నేటి వరకూ లేకపోవటం గమనార్హం. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేమి, గుత్తేదారుల నిర్లక్ష్యంతో జిల్లాలో పంచాయతీ భవన నిర్మాణాల పనులు నత్తనడకన సాగుతున్నాయి. నూతన భవనాలతో గ్రామాలకు కొత్తశోభ వస్తుందని, పంచాయతీ కార్యకలాపాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆశించిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులకు నిరాశే మిగులుతోంది. ఏళ్ల తరబడి మొండిగోడలతో దర్శనమిస్తుండటంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా.. ప్రజా ధనం వృథా అవుతోంది. పంచాయతీ భవనాల నిర్మాణాలలో నిర్లక్ష్యం. అలసత్వంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఈ చిత్రంలో కనిపిస్తున్నది చింతకాని మండలం జగన్నాథపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం. నిధుల లేమి కారణంగా స్లాబ్ వరకూ పూర్తయిన నిర్మాణాన్ని గుత్తేదారు నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేశారు. గ్రామ పంచాయతీకి స్వంత భవనం లేకపోవటంతో గత కొన్నేళ్లుగా కమ్యూనిటీ హాలులోనే పంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. గ్రామసభలు, రైతు సదస్సులు లాంటివి జరిగితే ప్రాథమిక పాఠశాలల్లోని చెట్టుకిందే నిర్వహించాల్సిన దుస్థితి.



జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో సొంత భవనాలు లేనివి, ఉన్నా శిథిలావస్థలో 66 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గ్రామాల్లో వీటి నిర్మాణం కోసం ప్రభుత్వం రెండేళ్ల కిందట ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేసింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 13 లక్షల చొప్పున కేటాయించింది. అయితే ఇప్పటి వరకూ సత్తుపల్లి నియోజకవర్గంలో కేవలం ఒకే ఒక్క గ్రామ పంచాయతీ భవనం మాత్రమే పూర్తయిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. ఇంకా 54 భవన నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 11 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు నేటి వరకూ పనులు చేసేందుకు శంకుస్థాపనలు కూడా చేయకపోవటం గమనార్హం. గుత్తేదారు అలసత్వం, అధికారుల పర్యవేక్షణ లోపం వెరసి పనులు నత్తనడకన సాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పునాదులు, పిల్లర్లు, రూఫ్ దశలో ఉండగా మరికొన్ని గ్రామాల్లో స్లాబ్ దశల్లో పనులు నిలిచిపోయాయి. గుత్తేదారులకు సరైన సమయంలో బిల్లులు ఇవ్వకపోవటంతో పాటు పాత ధరల ప్రకారం చెల్లింపులు చేస్తుండటంతో నిర్మాణాలను అర్ధాంతరంగా ఆపేస్తున్నారు. పంచాయతీ అధికారుల పర్యవేక్షణా లోపం, బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం వల్లే భవన నిర్మాణాలు పూర్తికావటం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అధికారుల ఇప్పటికైనా స్పందించి అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవన నిర్మాణాలను పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



చెట్లకిందే రైతు సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం(దాచిన చిత్రం)

ప్రభుత్వ కార్యకలాపాలకు ఇబ్బందులు

పంచాయతీలకు సొంత భవనాలు లేకపోవటంతో ప్రభుత్వ కార్యకలాపాల నిర్వాహణకు ఇబ్బందిగా మారింది. గ్రామ సభలు, రైతు సదస్సులు వంటి కార్యక్రమాలన్నీ చెట్ల నీడన, కమ్యూనిటీ భవనాలు, అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య నిర్వహించాల్సి వస్తోంది. పంచాయతీ రికార్డులకు భద్రత లేకపోవడం వంటి సమస్యల పట్ల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెట్ల కిందే గ్రామసభ

మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న గ్రామాల్లో అతి పెద్ద గ్రామ పంచాయతీల్లో నాగులవంచ ఒకటి. ఎప్పుడో జమానాలో నిర్మించిన నాగులవంచ గ్రామ పంచాయతీ భవనం ప్రస్తుతం పూర్తి స్థాయిలో శిథిలావస్థలో ఉంది. సర్పంచి, కార్యదర్శి గదులకు కనీసం కిటికీలు కూడా లేవు. కొద్ది పాటి వర్షానికే భవనం కురుస్తుండటంతో విలువైన రికార్డులన్నీ తడిసి ముద్దవుతున్నాయి. నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా నేటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. దీంతో చెట్ల కిందే గ్రామసభలను నిర్వహించాల్సి వస్తోందని సర్పంచి పడిశాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

రూ.13 లక్షలతో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చాం

కె. శ్రీనివాసరెడ్డి జిల్లా పంచాయతీ అధికారి

2015-16 ఆర్థిక సంవత్సరంలో 55 గ్రామ పంచాయతీ భవనాలు, 2016-17 ఆర్థిక సంవత్సరంలో 11 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం ఎంజీఎన్నార్ ఈజీఎస్ ద్వారా రూ.13 లక్షల చొప్పున కేటాయించింది. టెండరింగ్ దశలోనే నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చాం. ఇప్పటి వరకూ ఒక్క గ్రామ పంచాయతీ భవనం మాత్రమే పూర్తయిన మాట వాస్తవం. కొందరు గుత్తేదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అంచనాకు మించి భవన నిర్మాణాలు పెద్దవిగా చేపట్టారు. దీంతో నిర్మాణ వ్యయం పెరుగుతున్నట్లు మాదృష్టికి వచ్చింది. భవన నిర్మాణాలు ఆలస్యం కావటం వల్ల నిర్మాణ వ్యయం కూడా ఏటేటా పెరుగుతున్నాయి. భవన నిర్మాణాలు పూర్తి కావటం కోసం స్థానిక నిధులు వాడుకోవాల్సిందే. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలిచ్చాం.



శిథిలావస్థలో ఉన్న నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

ప్రతిభ

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ-I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్న తను.



Writer
- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేకపోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!

మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!



ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- జి.డి.ఆర్. పట్నాయక్, ఖమ్మం

ఎందుకు? ఏమిటి? ఎలా?

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- బి. రాజేశ్వర్, పొన్కల్

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!


- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- ఎం.వి.కృష్ణసమీరా, బెంగళూరు



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

అవివాహితులకు సువర్ణావకాశం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వారి ఆధ్వర్యంలో అన్ని కులాల వారి అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించటం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ/యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, యువతీ/యువకుల ఐ.డీ ప్రూఫ్(ఆధార్ లేదా డ్రైవింగ్‌లైసెన్స్ లేదా ఓటరు కార్డు) తీసుకురాగలరు. తమ సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈనెల 27వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈదిగువ చిరునామాలో సంప్రదించగలరు. డోర్ నెం:9-3-71, 3వ అంతస్తు, ఇ.ఆర్.ఆర్.కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, ఖమ్మం. ఫోన్:8008550131. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

రేషన్ బియ్యం పట్టివేత

ములకలపల్లి, న్యూస్‌టుడే: అక్రమంగా పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు ఆటోలను పౌర సరఫరాల శాఖ అధికారులు ములకలపల్లి శివారులో పట్టుకున్నారు. పాల్వంచ పౌరసరఫరాల శాఖ డీటీ భగవాన్ తెలిపిన సమాచారం ప్రకారం.. జూలూరుపాడు మండలంలోని దండు మిట్ట తండాకు చెందిన భూక్య రామకృష్ణ, బానోతు శివలు కొంత కాలంగా ప్యాసింజర్ ఆటోల ద్వారా రేషన్ బియ్యం తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారు. వీరు శుక్రవారం రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో ములకలపల్లిలో అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు ఆటోలలో పాల్వంచ నుంచి ములకలపల్లి మీదుగా జంగారెడ్డిగూడెం తరలిస్తున్న పది క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ఆటోలను సీజ్ చేశారు. దాడుల్లో అశ్వారావుపేట, భద్రాచలం పౌర సరఫరాల శాఖ డీటీలు ప్రసాద్, కిషోర్‌లు, ములకలపల్లి హెడ్ కానిస్టేబుల్ పుల్లారావు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్బ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడో చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడో క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిద్ధా **దేవాలయం, ఓమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక,** **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ చాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, మధ్యాహ్నం: 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, సాయంత్రం:04-50 టామ్ యమ్ గూంగ్ 2, రాత్రి:07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, మధ్యాహ్నం: 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, సాయంత్రం: 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అనెక్స్‌పెక్టెడ్ జర్నీ.

ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, మధ్యాహ్నం: 02-31 వివాహ్, సాయంత్రం: 06-04 ధమాల్, రాత్రి: 09-00 ఫిర్ హేరా ఫేరీ.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.

నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.

తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.

ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు

మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.

దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి

ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది

మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80 -100 మి.లీ. బిస్‌ఫైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు

చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.

ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.

భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమి పై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.

కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.

కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.

ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

క్లిక్.. క్లిక్

పట్టాతో కట్టేశారు!



ఇదేంటి గూడ్సురైలును ఎవరైనా ఎత్తుకుపోతారని తాళం వేశారా? అని ఆశ్చర్యపోకండి. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో నిలిపిఉంచిన గూడ్సు రైలు మిగతా రైళ్లు వెళుతుంటే ప్రకంపనాలకు పల్లం వైపు కదులుతుందని ఇలా పట్టాలకు, గూడ్సు క్యాబిన్‌కు గొలుసుకట్టి తాళం వేశారు. సాధారణంగా కదలకుండా చెక్క ముక్కలు అడ్డుపెడతారు. ఈ దృశ్యాన్ని 'ఈనాడు' ఛాయాగ్రాహకంలో శనివారం బంధించింది.

–చిత్రాలు: కె.శ్రీనివాస్



ప్రాజెక్టు గేట్ల నుంచి జాలువారుతున్న వరద నీరు

పెరిగి తగ్గిన 'తాలిపేరు'

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో శుక్రవారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో జలాశయంలో 12 గేట్లు ఎత్తి 24వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేసారు. ప్రాజెక్టు ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు మండలంలో కురిసిన వర్షానికి ఒక్కసారిగా పెరిగిన వరద నీరు సాయంత్రానికి పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టింది. దీంతో ఎత్తిన గేట్లను దించారు. శనివారం మళ్లీ నీటి మట్టం పెరగుతుండటంతో 3 గేట్లు ఎత్తి 3900 క్యూసెక్కుల చొప్పున వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జానపద కళాజాతర



ప్రదర్శన నిర్వహిస్తున్న జానపద కళాకారులు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వందలాది మంది కళాకారులు గజ్జె కట్టారు. బృందనృత్యం చేశారు. ఒక్కొక్కరిది ఒక్కో కళ.. ఇలా సుమారు పది రకాల జానపద కళలకు చెందిన జిల్లా జానపద కళాకారులు ఖమ్మం నగర వీధుల్లో నృత్యాలు చేస్తూ కలెక్టరేట్ నుంచి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు చేసిన ప్రదర్శన చేపట్టారు. ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం జానపద కళల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రదర్శనను జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం కోలాటాలు, గిరిజన నృత్యం రాజన్నడోలు, గంగిరెద్దుల వారు, బైలా నృత్యం, రామస్వామి నృత్యాలతో నగరం హోరెత్తిపోయింది. అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో కళాకారులు కొద్దిసేపు తమ కళలను ప్రదర్శించారు. అనంతరం కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని రాష్ట్ర ఐడీసీ ఛైర్మన్ బుడాన్‌బేగ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఊపిరి పోసిన జానపద కళలకు పునర్వైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కృషిని వివరించారు. భవిష్యత్తు తరాలకు ఈ కళలను అందించేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జానపద కళాకారుల సంఘం నాయకులు పి.రవి, ఎన్.నాగేశ్వరరావు, వెంకటరత్నం, తెరాస నాయకులు తిరుమలరావు, వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు.



రాజన్న డోలు నృత్యం చేస్తున్న కళాకారులు



నెత్తిన బిందెలు సంప్రదాయ దుస్తులతో గిరిజన మహిళలు

లాభాల బాటలో ఖమ్మం ఆర్టీసీ

రూ.5.5 కోట్లతో రాష్ట్రంలో రెండోస్థానం: డీవీఎంలు

ఏన్కూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఖమ్మం రీజియన్ గత నెల వరకు రూ.5.5 కోట్ల లాభాలతో ముందజంలో ఉందని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతీయ అధికారులు(డీవీఎం) జి.జగన్, వి.శ్రీకృష్ణ తెలిపారు. ఏన్కూరు కూడలిలో బస్సుల రాకపోకలు, ప్రయాణికుల సంఖ్యపై శనివారం వారు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సంస్థ లాభాల బాటలో ఉండటంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రంగారెడ్డి రీజయన్ ఆదాయంలో ప్రథమ స్థానం కాగా, ఖమ్మం రీజియన్ రెండోస్థానంలో ఉందన్నారు. సంస్థలో ఏడీఎం నుంచి డీఎం, డీవీఎం, ఆర్ఎం వరకు ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుబాటులో తెస్తున్నామన్నారు. ఉదయం 8.30 నుంచి రాత్రి 10.30 వరకు బృందాలు పరిశీలన చేస్తున్నాయన్నారు. బస్సు ప్రాంగణాల్లో వసతులు, పరిశుభ్రత, హరితహారం పరిశీలనతో పాటు అక్కడ ప్రయాణికులతో మాట్లాడి అవసరాలను తెలుసుకుంటున్నామన్నారు. ఖమ్మం- ఇల్లెందు, కొత్తగూడెం, భద్రాచలం, కోదాడ, వెంకటాపురం వరకు ప్రాంగణాల్లో ప్రయాణికుల తాకిడి, ఇంకా అవసరమైన బస్సు సర్వీసుల గురించి ఆరా తీస్తున్నామని, డిమాండ్‌కు అనుగుణంగా బస్సులు నడిపి ఇబ్బంది లేకుండా సేవలు విస్తృతం చేస్తున్నట్లు డీవీఎంలు వివరించారు. అతివేగంగా, అజాగ్రత్తగా బస్సులు నడిపే డ్రైవర్లను కూడా గుర్తిస్తున్నామని.. వారికి పోలీస్, రవాణాతో పాటు వివిధ శాఖల నిపుణులతో తరగతులు చెప్పించి, శిక్షణ ఇప్పించి ప్రమాదాల నివారణపై దృష్టి పెడుతున్నామన్నారు. అన్నీ ప్రధాన బస్సు ప్రాంగణాలు శుభ్రంగా ఉండాలని, ఖాళీ లేకుండా మొక్కలు పెంచాలని డీఎంలకు ఆదేశాలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే తల్లాడ, వైరా బస్టాండ్లను తాము శనివారం పరిశీలన చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది శ్రీహర్ష, నగేష్, వైనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డీవీఎంలు జగన్, శ్రీ కృష్ణ